రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు : 7396014218 / 6302990763 సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 75 ఆదివారం 13 - 4 - 2025 చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 75 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 SUNDAY APRIAL 2025 PAGES : 8 Rs :2-00

## అదంతా తప్పుడు ప్రచారం: బీఆర్ నాయుడు



అమరావతి: టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ గోశాలలో ఆవులు పెద్ద సంఖ్యలో మృతి చెందాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. భూమన చెబుతున్న దాంట్లో నిజం లేదని స్పష్టం చేశారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణా కర్ రెడ్డి అవాస్తవాలు, కల్పిత ఆరోపణలు చేయ డం అత్యంత విషాదకరం అని పేర్కొన్నారు. టీటీడీ ట్రస్ట్ ఎంతో అంకితభా వంతో పుణ్య కార్యక్రమాలు చేప డుతుంటే, కంటగిం పుతో ఈ తరహా చర్యలకు దిగడం బాధాకరమని బీఆర్ నాయుడు తెలి పారు. గోమాతకు హిందూ ధర్మంలో ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదని, వేద కాలం నుంచే గోమాతను దేవతలతో సమానంగా పూజిస్తూ వస్తున్నామని వివరించారు. ఒక్క గోవు చనిపోయినా దాని మృతిని సాధారణ ఘటనగా భావించలేమని... కానీ అనారోగ్యాలు, వృద్ధాప్యం, ప్రమాదాల వంటి కారణాలతో గోవులు మృతి చెందితే వాటిని రాజకీయంగా అబద్ధపు ప్రచారానికి వాడుకోవడం అత్యంత అధర్మం అని విమర్శించారు. ఇతర ప్రాంతాల్లో చనిపోయిన గోవుల ఫొటోలను టీటీడీ గోశాలకు చెందినవిగా చిత్రీకరించడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసగించేందుకు ఇలాంటి కుట్రలకు పాల్పడడం బాధాకరమని, ఇలాంటి వదంతులను ప్రజలు గుర్తించాలని, మోసపోవద్దని సూచించారు. గోసేవ అంటేనే గోదేవి సేవ... ఇంతటి పవిత్రమైన సేవపై రాజకీయ లబ్ధి కోసం బురద చల్లే ప్రయత్నాలను భక్తులందరూ తిరస్కరించాలని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు

## ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదల



అమరావతి : ఏపీలో ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. ఫస్ట్ ఇయర్, సెకండియర్ పరీక్షా ఫలితాలను ఇవాళ ఆన్ లైన్ తో పాటు వాట్సాప్ లోనూ ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే వీటిని ఎలా చెక్ చేసుకోవాలో కూడా ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఓ ట్వీట్ చేశారు. ఇందులో ఫలితాల వెబ్ సైట్ తో పాటు ఇతర వివరాలను వెల్లడించారు.విద్యార్థులు తమ ఫలితాలను https://resultsbie.ap.gov.in లో ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవచ్చని విద్యామంత్రి నారా లోకేష్ ట్వీట్ లో తెలిపారు. అలాగే, 9552300009 కు మన మిత్ర వాట్సాప్ నంబర్‌కు "హాయ్" సందేశం పంపడం ద్వారా ఫలితాలను యాక్సెస్ చేయవచ్చన్నారు. ఈ సంవత్సరం ఇంటర్ పరీక్షా ఫలితాలు గత దశాబ్దంలో అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేసుకున్న విషయం మీతో పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.మొదటి సంవత్సరంలో 70% ఉత్తీర్ణత, రెండవ సంవత్సరం విద్యార్థులు 83% ఉత్తీర్ణత నమోదు చేసారని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రభుత్వ నిర్వహణలోని విద్యాసంస్థలలో ఈ మెరుగుదల నమోదు కావడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో, రెండవ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 10 సంవత్సరాల గరిష్ట స్థాయి 69%కి చేరుకుందని లోకేష్ తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 47 శాతం వద్ద ఉందన్నారు. ఇది గత దశాబ్దంలో రెండవ అత్యధికం అన్నారు.ఈ విజయం విద్యార్థులు, జూనియర్ లెక్చరర్ల కృషికి, విద్యా నైపుణ్యం కోసం అందరి ప్రయత్నాలకు నిదర్శనమని లోకేష్ తెలిపారు. ఈసారి విజయం సాధించలేకపోయిన వారూ నిరుత్సాహపడకండని లోకేష్ సూచించారు. దీన్ని ఒక మెట్టుగా ఉపయోగించుకోవాలన్నారు. కష్టపడి పనిచేయండి, బలంగా తిరిగి రండని వారిని కోరారు. పరీక్ష రాసిన విద్యార్థులు అందరికీ వారి భవిష్యత్ ప్రయత్నాలలో శుభాకాంక్షలు తెలిపారు. నేర్చుకోవడం, అభివృద్ధి చెందడం, విజయం సాధించడం కొనసాగించాలన్నారు.

## జమిలి ఎన్నికలపై వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి: జమిలి ఎన్నికల వైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గ చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జమిలి ఎన్నికలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు. ఒకే దేశం - ఒకే ఎన్నికపై తిరుపతిలో మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రసంగిస్తూ వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ ఎన్నికలను కొన్ని పార్టీలు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ కావడం సరికాదని వ్యాఖ్యానించారు.

## వక్ఫ్ చట్టంపై బెంగాల్‌లో ఆందోళనలు..

### ముగ్గురు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడి



న్యూఢిల్లీ : వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు ఆందోళనలు చేపట్టి, రోడ్లను దిగ్బంధించారు. ఈ నిరసనలు ఉద్రిక్తతకు దారితీయడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. ఘర్షణలలో ఇద్దరు మృతి చెందగా, కాల్పుల్లో మరొకరు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు.నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. భద్రతా సిబ్బందిపై నిరసనకారులు రాళ్లతో దాడి చేయడంతో, 110 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. జంగీపూర్‌లో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తడంతో కేంద్ర బలగాలను రంగంలోకి దింపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నిరసనలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే స్పందించారు.

**వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోం: మమతా బెనర్జీ**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో బెంగాల్‌లోని మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ ప్రాంతాలలో నిరసనకారులు ఆందోళనలు నిర్వహించి రోడ్లను దిగ్బంధించారు. వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు.ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ స్పందిస్తూ, ప్రతి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడేవారు సమాజానికి ప్రమాదకారులని, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగవద్దని సూచించారు.మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్యం అని ఆమె అన్నారు. శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ చట్టాన్ని తాము చేయలేదని, వ్యతిరేకిస్తున్న వారు కేంద్ర ప్రభుత్వం వద్ద సమాధానం కోరాలని ఆమె సూచించారు. వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని స్పష్టం చేశారు.

## ఏపీ సచివాలయ ఉద్యోగుల కోత ?

### రేషనలైజేషన్ పై మాజీ సలహాదారు షాకింగ్..!




అమరావతి: ఏపీలో ప్రభుత్వం వైసీపీ హయాంలో ఏర్పాటు చేసిన సచివాలయాల్లో ఉద్యోగుల హేతుబద్ధీకరణ ప్రక్రియను జోరుగా కొనసాగిస్తోంది. అయితే ఇది గందరగోళంగా మారిందన్న విమర్శల వినిపిస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగుల సలహాదారుగా పనిచేసిన ఉద్యోగ నేత చంద్రశేఖర్ రెడ్డి ఇవాళ ఇదే అంశంపై విమర్శలు గుప్పించారు. సచివాలయ ఉద్యోగుల్ని తగ్గించేందుకే ప్రభుత్వం ఇలా హేతుబద్ధీకరణ చర్యలు తీసుకుంటోందన్నారు. ఇప్పటికే వాలంటీర్ల వ్యవస్థను ఎత్తేసిన ప్రభుత్వం ఇప్పుడు సచివాలయాల వ్యవస్థనూ నిర్వీర్యం చేస్తోందన్నారు.సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వం చేస్తున్న మార్పులతో ఉద్యోగుల్లో గందరగోళం నెలకొందని, ఇది కచ్చితం గా సచివాలయ ఉద్యోగులను తగ్గించే చర్య అని వైయస్సార్‌సీపీ పెన్షనర్స్, ఎంప్లాయీస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాట య్యాక సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు తెర తీసిందన్నారు .సచివాలయాల్లో 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాల్సి ఉన్నా, దాన్ని ప్రభుత్వం పూర్తిగా వదిలేసిందని ఆయన ఆరోపించారు. మరో వైపు 1.27 లక్షల ఉద్యోగుల్లో 15 వేల మంది ఎక్కువ అంటూ ప్రచారం చేస్తోందన్నారు.

## 33 మందితో వైసీపీ రాజకీయ సలహా సంఘం... కన్వీనర్‌గా సజ్జల



అమరావతి: వైసీపీ అధినేత జగన్ ఇవాళ తమ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీని ప్రకటించారు. ఈ పీఏసీలో 33 మంది సభ్యులు ఉన్నారు. ఎంపీలు అవినాశ్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు రోజా, విడదల రజని, కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, అంజాద్ బాషా, ఆదిమూలపు సురేశ్, నారాయణస్వామి, అనిల్ కుమార్ యాదవ్ తో పాటు ముద్రగడ పద్మనాభం, సాకే శైలజానాథ్, నందిగం సురేశ్ తదితరులకు ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఈ రాజకీయ సలహాల కమిటీకి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి సభ్యుల జాబితాలతో కూడిన ప్రకటన విడుదలైంది. కొందరిని తప్పించి... దాదాపు వైసీపీలో కీలక నేతలందరికీ ఈ కమిటీలో స్థానం లభించింది. ఈ పీఏసీలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు శాశ్వత ఆహ్వానితులుగా ఉంటారు.

## గుడివాడలో వ్యభిచార గృహంపై రూరల్ పోలీసుల దాడి: నలుగురు అరెస్ట్



**గుడివాడ, ఏప్రిల్ 12:**

గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచార గృహం నడుస్తోందన్న విశ్వసనీయ సమాచారం ఆధారంగా గుడివాడ రూరల్ ఎస్సై ఎన్ చంటిబాబు, సిబ్బందితో ఈ రోజు ఉదయం దాడి నిర్వహించారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అరెస్ట్ చేయబడ్డారు. కేసు క్రైమ్ నెం. 86/2025 గా నమోదు అయింది.ఘటన వివరాలు: దాడి ఏప్రిల్ 12, 2025 ఉదయం 7:00 గంటలకి నిర్వహిం చగా, నిందితురాలు యలవర్తి లక్ష్మి (38) అద్దెకు తీసుకున్న తన ఇంటిని వ్యభిచార గృహంగా మార్చినట్లు గుర్తించారు. ఈ ఇల్లు టిడ్కో కాలనీ, మల్లాయపాలెం పంచాయతీ, గుడివాడ మండల ంలో ఉంది.నిందితుల వివరాలు: ఏ-1: యలవర్తి లక్ష్మి- ఇంటి యజమాని, ప్రధాన నిందితురాలు.ఏ-2: కాకి జోసెఫ్ (29)- వ్యభిచార గృహ నిర్వహణలో సహకరించినట్టు ఆరోపణ. మరియు ఇద్దరు విటులు అరెస్టు బాధితురాలు: విజయవాడ కు చెందిన యువతిని వ్యభిచారం చేయిస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:దాడిలో రెండు మొబైల్ ఫోన్లు, ఒక బైక్, రూ. 2000/- నగదు మరియు కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.గుడివాడ రూరల్ పీఎస్‌కు చెందిన సబ్-ఇన్స్పెక్టర్ ఎన్. చంటిబాబు నమోదుచేయగా గుడివాడ రూరల్ సీఐ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరావు దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఎడిటోరియల్

## ప్రజల భావోద్వేగాలే.. తెలంగాణ సినిమాలుగా

సినిమా, సాహిత్యం రెండూ భిన్నమైన మాధ్యమాలుగా కనిపించినప్పటికీ. సాహిత్యం వ్యక్తిగత సృష్టి అయితే.. సినిమా దర్శకుడి మేధో మధనం నుండి ఉత్పన్నమైనది. అయినప్పటికి సామూహికంగా పలువురు కళాకారులు సాంకేతిక నిపుణులు కలిసి రూపొందించాల్సి ఉంటుంది. రెంటి మధ్య భిన్నత్వం వున్నప్పటికీ సామాజిక దర్పణాలుగా ఏకత్వాన్ని కలిగి వున్నాయి. అంటే రెంటి మధ్య సాధారణంగా కనిపించే భిన్నత్వం, అసాధారణంగా కనిపించే ఏకత్వం వున్నాయి. సాహిత్య పఠనం వ్యక్తిగత అనుభవమైతే సినిమా వీక్షణం సామూహిక అనుభవం.పాఠకుడికి, ప్రేక్షకుడికి ఆయా సందర్భాల్లో మిగిలే అనుభూతి భిన్నమైంది. రచనల్లో జీవిత దృశ్యాలు పదాలుగా నిర్మితమయితే సినిమాల్లో దృశ్యాలుగా రూపొందుతాయి. సాహిత్య రచన మొదట పాఠకుడి ఆలోచనా సహజాతం పై ముద్ర వేసి క్రమంగా అక్కడి నుండి భావోద్వేగాన్ని కలిగింప చేస్తుంది. కానీ సినిమా మొదటే భావోద్వేగాల్ని ప్రభావితం చేసి ఆ తర్వాత సినిమా స్థాయిని బట్టి ప్రేక్షకుడి ఆలోచనలపై ప్రభావాన్ని కలిగిస్తుందిప్రధాన స్రవంతి తెలుగు సినిమాల్లో అనేక వాణిజ్య నవలలు సినిమాలుగా వచ్చాయి. గొప్ప రచనలు సమాంతర సినిమాలుగా వచ్చాయి. తెలుగు సాహిత్యానికి తెలంగాణ పుట్టిల్లు. ఉత్తమ రచనలకు గొప్ప సాహిత్య విలువలకు నిలయం. అంతే కాదు ఉత్తమ నవలలను, కథలను కొన్నింటిని రూపాంతరీకరించిన సినిమాలుగా మలచిన చరిత్ర తెలంగాణది. సినిమా రంగంలో అరకొర ప్రాతినిధ్యం వున్నప్పటికీ తెలంగాణ నేపథ్యంలో గొప్ప రచనలను సినిమాలుగా మలిచి జాతీయ అంతర్జాతీయ గుర్తింపునూ గౌరవాన్ని సాధించింది.తెలంగాణ సినిమా సాహిత్య రూపాంతీకరణలో ముందుండి ఉత్తమ సాహిత్య విలువలు సామాజిక నేపథ్యం ఉన్న నవలల్ని, కథల్ని దృశ్య రూపంలోకి తర్జుమా చేసి విజయవంతమైన సినిమాలు తీశారు. ఉత్తమ సాహిత్యమూ సినిమాల మధ్య రూప భేదమే తప్ప భావ భేదం లేదని నిరూపించారు. సాహిత్యంలో భావ లయ, అర్థవంతమైన సినిమాల్లో దృశ్య లయ రెండూ సమాంతరమేనని నిరూపించారు.ఆ క్రమంలో 1960లోనే వచ్చిన 'చివరకు మిగిలేది' బెంగాలీ రచయిత అశుతోష్ ముఖర్జీ రచించిన 'నర్స్ మిత్రా' కథ ఆధారంగా నిర్మించబడింది. దర్శకుడు జి. రామినీడు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉప్పునూతల పురుషోత్తమ్ రెడ్డి నిర్మాత కాగా ఆయన మిత్రులు ఏం. సత్యనారాయణ రావు, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జి.విద్యాసాగర్ రెడ్డి, మండల్రెడ్డి కొండల్ రెడ్డి సహ నిర్మాతలుగా సహకరించారు. తర్వాత 1977 లో ప్రముఖ దర్శకుడు మృణాల్ సేన్ భారతీయ మహా రచయిత ప్రేంచంద్ రచన 'కఫన్' ఆధారంగా ' ఒక వూరి కథ' తీశారు. 1978లో శ్యామ్ బెనెగల్ మరాఠీ రచయిత చింతామణి ఖానోల్కర్ నవల ఆధారంగా 'అనుగ్రహం' నిర్మించారు.ఇక తెలంగాణ సినిమాల్లో విశిష్టమయిన విజయవంతమైన సినిమాగా నిలిచిన 'మా భూమి' కిషన్ చందర్ రాసిన 'జాబ్ ఖేత్ జాగే' నవలను రూపాంతరీకరించింది. రజాకార్లకు (నిజాంకు) వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవిక దృక్పథంతో తీసిన సినిమా మా భూమి. గౌతమ్ ఘోష్ దర్శకత్వంలో రూపొందింది. మాభూమి తెలంగాణ సినిమా చరిత్రలో ఓ లాండ్ మార్క్. ఇక హైదరాబాద్ చుట్టూ పక్కల వుండిన వేశ్యావాటికల సామాజిక ఆర్థిక నేపథ్యంతో గులాం అబ్బాస్ రాసిన చిన్న నవల ఆధారంగా శ్యామ్ బెనెగల్ 'మండిట సినిమా రూపొందింది.1977లోనే తెలుగు సినిమా రంగంలో ఆదుర్తి సుబ్బారావు లాంటి వాళ్ల దగ్గర పనిచేసి 'తాళిబొట్టు' లాంటి విజయవంతమైన సినిమాలు తీయడంతో పాటు పలు హిందీ సినిమాలకు కూడా దర్శకత్వం వహించిన మాధవరావు 'చిల్లరదేవుళ్లు' సినిమాను వరంగల్‌కు చెందిన కొంతమంది మిత్రులతో కలిసి తీశాడు. 'ఏటి కేతం బట్టి ఎయ్యి పుట్లు పండించి ఎన్నడూ మెతుకేరుగరన్నా' 'కలువకు చెంద్రుడు ఎంతో దూరం', 'పాడాలనీ వున్నది' లాంటి మంచి పాటలతో ఆత్రేయ, కె.వి మహదేవన్ లాంటి వాళ్లతో కలిసి నిర్మించిన ఆ సినిమా తెలంగాణ అంశం మీద వచ్చిన తొలి సినిమాగా చెప్పుకోవచ్చు.'చిల్లర దేవుళ్లు' కథాకాలం 1936-42 ప్రాంతంలోనిది. సాయుధ పోరాటానికి ముందున్న తెలంగాణ జీవితాన్ని చిత్రించే పనిని నవలలో తెలంగాణ విశిష్ట నవలా రచయిత దాశరథి రంగాచార్య ఎంతగా విజయవంతంగా చేశారో, ఈ సినిమాలో కూడా టి.మాధవరావు అంతే విజయవంతంగా చేశారు. దాదాపుగా అదే కాలంలో బి.ఎస్.నారాయణ తన 'ఊరుమ్మడి బతుకులు' సినిమాని సి.ఎస్. రావు రచన ఆధారంగా తీశారు. ఆ సినిమా జాతీయ అవార్డును అందుకోవడంతో పాటు పలు దేశాల్లో చిత్రోత్సవాల్లో ప్రదర్శించబడింది. 1983లో మాజీ ఎం.ఎల్.సి. నారాదాసు లక్ష్మణ్ రావు తన మిత్రులతో కలిసి ఉదయ కుమార్ దర్శకత్వంలో నిర్మించిన 'విముక్తి కోసం' భూషణం రాసిన కథ ఆధారంగా నిర్మించబడింది.వాటన్నింటిలో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజల జీవన రీతులు మానవ సంబంధాలూ అన్నీ దృశ్య రూపంలోకి అనువదించబడి అర్థవంతమైన ప్రయత్నాలుగా నిలిచాయి. ఇట్లా మంచి సాహిత్యానికీ, మంచి సినిమాకు తెలంగాణలో పెద్ద పీట వేశారు. సాహిత్యం ఎంతగా ప్రజల్నీ సంస్కృతినీ పట్టించుకున్నదో వున్న కొద్దిపాటి తెలంగాణ సినిమా కూడా ప్రజలనీ సంస్కృతినీ పట్టించుకుంది. తెలంగాణాలో సాహిత్యమూ, సినిమా కళాత్మకతతో కూడి ప్రశంసలు అందుకున్నాయి.

## హెచ్.ఐ.వి. బాధిత కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ




భీమవరం (రాయల్ జర్నలిజంఏప్రిల్ 12 : మానవత సంస్థ భీమవరం శాఖ ఆధ్వర్యంలో ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్.ఐ.వి. బాధిత కుటుంబాల పిల్లలకు రెండో శనివారం నాడు పౌష్టికాహారం అందించే కార్యక్రమం నిర్వహించారు. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ చైర్మన్ బుద్ధరాజు వెంకటపతి రాజు విచ్చేసి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. బాదిత కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం అందించే మందులతో పాటు దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందించే పౌష్టికాహారం ఎంతో మేలు చేస్తుందని, క్రమం తప్పకుండా ప్రతి నెలా సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంస్థ సభ్యులను అభినందించారు. సంస్థ కో చైర్మన్ కారుమూరు నరసింహమూర్తి (బాబు) మాట్లాడుతూ సంస్థ సహకారంతో 30 మందికి పౌష్టికాహారంగా ఎనిమిది రకాల పప్పు దినుసులు, డ్రై ఫ్రూట్స్ అందించామని, సంస్థ అధ్యక్షులు పెన్మెత్స రామ్మోహన (పూనా రాము) సౌజన్యంతో భోజనం ప్యాకెట్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. సెంటర్ వైద్యులు గోవింద బాబు, కోశాధికారి గ్రంధి కుమార వెంకటేశ్వర ప్రసాద్, డైరెక్టర్ చేకూరి ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ రాజు, రాజి, కముజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గోవులపై వైసిపి విష రాజకీయమా...?

- టిటిడి ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు
- హిందువుల మనోభావాలు దెబ్బతీయడం కోసమే
- గోవులు మృతి చెందాయంటూ వైసిపి ప్రచారం
- గోవులు టిటిడి పర్యవేక్షణలో 260 మందితో గోసంరక్షణ
- టీటీడీ పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి
- విష ప్రచారంపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



రాయల్ జర్నలిజం (పర్చూరు) ఏప్రియల్ 12 : పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంలో గోవులపై వైసిపి విష రాజకీయానికి తెరలేపి రాక్షస ఆనందం పొందుతూ మతవిద్వేషాలు రెచ్చగొట్టే కుట్రకు వైసీపీ నేతలు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు.టీటీడీ గోవులు మరణించాయంటూ వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం పై ఎమ్మెల్యే ఏలూరి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం అన్నారు.

**గోమరణాలపై తప్పుడు ప్రచారం....**

గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం అన్నారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయన్నారు.ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో ఇప్పటివరకు 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందన్నారు. కానీ కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

**టీటీడీ పర్యవేక్షణపై తప్పుడు ప్రచారం...**

గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షించడం జరుగుతుందన్నారు.టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు.

**జియో ట్యాగింగ్ పై, మరణాలపై అబద్ధాలు....**

గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఇది సరికాదన్నారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతిరోజూ గోశాలలను శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు.చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదు.. అంటూ అర్థరహిత విమర్శలు చేస్తున్నారు.సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగడం లేదన్నారు. ఏదైనా ప్రమాదంతో గానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుందన్నారు.

**రికార్డులు లేవంటూ తప్పుడు ప్రచారం...**

జనన,మరణాల రిజిష్టర్ ను గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసి కూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లేగదూడలను పసిబిడ్డలుగా భావిస్తూ గోశాల సిబ్బంది సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

**నాస్తికుడు కరుణాకర్ రెడ్డి....**

నేను నాస్టికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామిదేముంది.. ఒక నల్ల రాయి.. దానిని పెకిలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా...అన్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా? అన్నారు. కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా?, కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్లించి కమిషన్లు కొట్టేశారని మండిపడ్డారు.తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొడలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా? అన్నారు. చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీ పై తప్పుడు ప్రచారాలు చేస్తారా? అని ప్రశ్నించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

# కామ్రేడ్ జక్కంశెట్టి నాగేశ్వరావు మృతి



మార్టేరు (రాయల్ జర్నలిజం)ఏప్రిల్ 12మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం వర్కర్స్ యూనియన్ నాయకులు, సీపీఐ శేషమ్మచెరువు గ్రామశాఖా కార్యదర్శి జక్కంశెట్టి నాగేశ్వరావు (68) అనారోగ్యతో గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ది.12-4-2025 వ తేదీ శనివారం మృతి చెందారు.ఆయనకు భార్య, ఇరువురు కుమార్తెలు వున్నారు.జక్కంశెట్టి నాగేశ్వరావు మార్టేరు మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో టైం స్కేల్ వర్కర్ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యారు.వ్యవసాయ పరిశోధనా కేంద్రం కార్మిక సంఘం కార్యదర్శిగా సుధీర్ఘకాలం పనిచేసారు. ఏఐటీయూసీ తణుకు ఏరియా ఉపాధ్యక్షునిగా జిల్లా సమితి సభ్యునిగా, సీపీఐ తణుకు ఏరియా కమిటీ సభ్యునిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన స్వగ్రామం ఆచంట మండలం శేషమ్మచెరువు సీపీఐ గ్రామ శాఖా కార్యదర్శిగా వున్నారు. సీపీఐ పట్ల పూర్తి అంకితభావంతో గ్రామంలో రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో ధైర్యంగా ఎదుర్కొని సీపీఐ నాయకునిగా కొనసాగుతున్నారు. గ్రామంలో అనేక రాజకీయ పరమైన సమస్యలు ఎదురైనా సందర్భంలో సీపీఐ నేతలు వంక సత్యనారాయణ, తమ్మినీడి సుబ్బారావు ల సహకారంతో పార్టీ వీడకుండా ధైర్యంగా నిలబడ్డారు.గ్రామంలో ఎన్నో ఘర్షణలు, పోలీసు కేసులు ఎదుర్కొని పార్టీ కోసం నిలబడిన వ్యక్తి కామ్రేడ్ నాగేశ్వరావు.మార్టేరు అగ్రికల్చరల్ యూనివర్శిటీ వరి పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులను టైం స్కేల్ వర్కర్స్ గా గుర్తిం చేయడంలో, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయించడంలో నాగేశ్వరరావు ఎనలేని కృషి చేసారు.యూనివర్సిటీ వరిపరిశోధనా కేంద్రంలో కాంట్రాక్టు కార్మికులు హక్కుల సాధనకు యూనియన్ అధ్యక్షుడు కోనాల భీమారావుతో కలసి అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించారు.జీవితాంతం కార్మికులు అభ్యున్నతికి, పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారు.

**కామ్రేడ్ జక్కంశెట్టి నాగేశ్వరరావు మృతికి సీపీఐ సంతాపం...**

సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కామ్రేడ్ జక్కంశెట్టి నాగేశ్వరావు మృతికి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమా రావు తీవ్ర సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేసారు. జక్కంశెట్టి అంకితభావంతో పార్టీ అభివృద్ధికి, కార్మిక సమస్యలు పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని ఆయన మృతి పార్టీకి కార్మికోద్యమానికి తీర్చలేని దని పేర్కొంటూ నివాళులర్పించారు.సీపీఐ ఆచంట మండల కార్యదర్శి సెలా పూర్ణ చంద్ర జోషి, ఆచంట మండల సీపీఐ నాయకులు జక్కంశెట్టి సీతారామ య్యా,పె ద్దిరాజు తదిత రులు నాగేశ్వరావు మృతికి సంతాపం వ్యక్తం చేశారు .కామ్రే డ్ జక్కంశెట్టి నాగేశ్వరావు అంత్యక్రియలు ది 13-4-2025 వ తేదీ ఆదివారం శేషమ్మచెరువు గ్రామంలో నిర్వహిం చనున్నట్టు నాగేశ్వరావు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ




యానాం)ఏప్రియల్, 12 :యానాం శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్మన్ జివి నాయుడు తెలిపారు. శనివారం ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదల కావడంతో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ కళాశాల విద్యార్థులు జూనియర్ ఇంటర్ సీనియర్ ఇంటర్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రీజియన్ ఫస్ట్ సాధించారని వెల్లడించారు. మండా నాగ వీర సాయి శుభ శారిక జూనియర్ ఇంటర్ ఎంపీసీ పరీక్షలలో 463 మార్కులు సాధించి యానాం రీజియన్ ప్రథమ స్థానం, బైపిసి లో కాలాడి చరిస్మా 433 మార్కులతో రీజియన్ ఫస్ట్, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో టి శ్రావ్య 984 రీజియన్ ఫస్ట్,సీనియర్ బైపిసి లో ఆర్ తులసి లక్ష్మి శ్రీ 980 మార్కులతో రీజియన్ ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ సీఈసీ లో వి శ్రీకృష్ణ 456 మార్కులతో రీజియన్ ఫస్ట్ రాగ , సీనియర్ సీఈసీలో లో ఏ రెహమాన్ 965 మార్కులు తో రీజియన్ ఫస్ట్ సాధించారని తెలిపారు. ఈ ఏడాది జూనియర్ ఇంటర్ పరీక్షలలో 87 మంది పరీక్షలకు హాజరు కాగా 78 మంది 89 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్ పరీక్షలలో 92 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాక అందులో 85 మంది 92 శాతం మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి మునిస్వామి అభినందించారు. అదేవిధంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అధ్యాపకులను విద్యా సంస్థల అధినేత జివి నాయుడు ప్రిన్సిపాల్ లో ఎం లోవరాజు అభినందించారు

# ఏపీలో అక్కడ ఉచితంగా బస్సు ప్రయాణం..



అమరావతి : మంగళగిరిలో ఉచిత బస్సు సేవలు ప్రారంభ మయ్యాయి. మంత్రి నారా లోకేష్ ఈ సేవలను ప్రారంభి ంచారు. ఎయిమ్స్ ఆసుపత్రికి, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఈ బస్సులు నడుస్తాయి. మేఘా ఇంజనీరింగ్ సంస్థ జూ= నిధుల నుంచి బస్సులను సమకూర్చింది. ఒక్కో బస్సులో 18 మంది ప్రయాణించవచ్చు. ఈ బస్సులు ఉదయం నుండి రాత్రి వరకు తిరుగుతాయి. ప్రయాణికులకు ఉచితంగా సేవలు అందిస్తాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఉచిత బస్సు సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. మంగళగిరి పానకాలస్వామి కొండపైకి ప్రారంభించిన ఉచిత బస్సు మొత్తానికి అందుబాటు లోకి వచ్చింది. ఈ బస్సులో దిగువ సన్నిధి శ్రీలక్ష్మీనృసిం హస్వామి ఆలయం దగ్గర నుంచి భక్తులను పానకాలస్వామి కొండపైకి తీసుకు వెళ్లి తిరిగి తీసుకొచ్చారు. ఈ ఎండాకాలంలో ఏసీ బస్సు కావడంతో ఎండ వేడి నుంచి కూడా భక్తులు ఊరట దక్కింది.మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం ఉచిత విద్యుత్ బస్సు సేవల్ని తీసుకొచ్చారు. ఈ బస్సుల్ని ఇటీవల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఎయిమ్స్ ఆసుపత్రికి, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే భక్తుల కోసం ఈ బస్సులు అందుబాటులో తెచ్చారు. ఈ మేరకు మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ జూ= నిధుల నుంచి ఈ బస్సులను సమకూర్చింది. వీజుూ ఫౌండేషన్ రూ. 2.4 కోట్ల విలువైన రెండు ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది.

చివరి మూడు నెలలు రాజకీయం చేద్దాం నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఈ బస్సులు రెండు రూట్లలో తిరుగుతాయి.. ఒక బస్సు మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్‌కు వెళ్తుంది. మరొక బస్సు మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడికి వెళు ంది.ఎయిమ్స్‌కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తిరుగుతుంది. పానకాల స్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలు అందిస్తుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఒక్కో బస్సులో 18 మంది ప్రయాణించవచ్చు. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 150 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు.ఈ బస్సుల్లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. 'డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి భద్రతా ప్రమాణాలు ఉన్నాయి' అంటున్నారు. మొత్తం మీద మం గళగిరిలో ఈ ఫ్రీ బస్సు సర్వీస్ అందుబాటులోకి తీసుకొచ్చారు.

# తిరుమల తరహాలో ఇకపై ఆ ఆలయంలో కూడా భక్తులకు ఉచిత అన్నప్రసాదం.. టీటీడీ గ్రీన్ సిగ్నల్



అమరావతి : కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీరామచంద్రమూర్తి కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. తిరుమల తరహాలో ఒంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలని ఆయన కోరారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు త్వరలో అన్నప్రసాదం ప్రారంభిస్తామని తెలిపారు. ఒంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఆయుర్వేద మొక్కలు నాటనున్నట్లు చంద్రబాబు చెప్పారు. శ్రీరాముడు చూపిన మార్గంలో ప్రజలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు టీటీడీ అన్నప్రసాదం అందిస్తోంది. తిరుమలతో పాటుగా తిరుచానూరు పద్మావతి ఆలయం, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో కూడా అన్నప్రసాదం అందిస్తున్నారు. అయితే తిరుమల తరహాలోనే మరో ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం అందించాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీరామచంద్రమూర్తి కళ్యాణోత్సవానికి హాజరయ్యారు.. స్వామివారి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం చంద్రబాబు కీలక ప్రసంగం చేశారు.తిరుమలలో గోవింద నామం ప్రతిధ్వనిస్తున్న విధంగా.. ఒంటిమిట్టలో 'జై శ్రీరామ్' నినాదమే మిన్నగా వినిపించాలన్నారు చంద్రబాబు. రాష్ట్ర విభజన తర్వాత ఒంటిమిట్టను ప్రధాన పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయడానికి ఈ ఆలయాన్ని దశాబ్ద కాలం క్రితమే టీటీడీకి అప్పగించామన్నారు.ఈ సంతోషకరమైన సందర్భంగా.. తిరుమల మాదిరిగా ఒంటిమిట్టలో కూడా అన్నప్రసాదం ప్రారంభించాలన్న నిశ్చయాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నప్రసాదం త్వరలో ప్రారంభిస్తామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ-ఒంటిమిట్టను పుణ్యభూమిగా మార్చేందుకు ఇక్కడి కొండలపై ఆయుర్వేద మొక్కలను నాటనున్నట్టు చెప్పారు చంద్రబాబు. అదేవిధంగా ఒంటిమిట్టను దేవాలయ పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామని.. శ్రీరామ రాజ్యాన్ని మళ్లీ స్థాపించాలనే తపన తనదని, ప్రజలందరూ శ్రీరాముడు చూపించిన నీతి, ధర్మ మార్గాన్ని అనుసరించి జీవించాలన్నారు. ఒంటిమిట్ట కళ్యాణ వేదిక వద్ద జరిగిన ఈ సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించడం ప్రతి ఒక్కరికీ అదృష్టంగా పేర్కొన్నారు. శ్రీరాముడు ఒక వాగ్దానాన్ని ఎలా నిలబెట్టుకోవాలో, తండ్రి ఆజ్ఞను ఎలా విధిగా పాటించాలో, కుటుంబ బంధాలను ఎలా పరిపూర్ణంగా పోషించాలో తెలియజేశారని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవితా, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో జే శ్యామల రావు, జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, టీటీడీ బోర్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి ఆలయంలో అపచారం.. ఆ ముగ్గురు భక్తులు చేసిన పనికి, కనీసం ఆ తెలివి కూడా లేదా!

అమరావతి : తిరుమలలో ఒక సంఘటన జరిగింది. ముగ్గురు భక్తులు చెప్పులు వేసుకుని శ్రీవారి ఆలయ మహా ద్వారం వరకు వచ్చారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి వచ్చిన వారిని టీటీడీ సిబ్బంది గుర్తించలేదు. ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రతా సిబ్బంది తనిఖీల్లో విఫలమయ్యారని విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనపై టీటీడీ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మరోసారి ఈ తప్పు జరగకుండా చూసుకోవాలంటున్నారు.తిరుమలలో అపచారం జరిగింది.. శ్రీవారి దర్శనానికి వచ్చిన ముగ్గురు భక్తులు పాదరక్షలతో మహా ద్వారం వరకు వచ్చారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి పాదరక్షలు ధరించారు. మూడు ప్రాంతాలలో తనిఖీ చేసిన తర్వాత కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది గుర్తించలేదు.. భద్రత అధికారులు విఫలం అయ్యారు. ముగ్గరు భక్తులు పాదరక్షలు ధరించినట్లు తిరుమల శ్రీవారి ఆలయ మహా ద్వారం దగ్గర గుర్తించారు. వెంటనే పాదరక్షల్ని పక్కన విడిచి ఆలయంలో శ్రీవారి దర్శనానికి వెళ్లారు. ఈ ఘటనతో టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భక్తులు ఆలయంలోకి చెప్పులతో వస్తే ఎందుకు గుర్తించలేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.తిరుమలకు వచ్చే భక్తులు కొండపై ఎంతో భక్తిశ్రద్ధలతో ఉంటారు.. ఆలయాన్ని పరమ పవిత్రంగా భావిస్తారు. కొందరు భక్తులు తిరుమల మాఢ వీధుల్లో కూడా పాదరక్షలు వేసుకోరు.. కానీ అలాంటిది ఈ ముగ్గురు భక్తులు మాత్రం చెప్పులు వేసుకుని తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఆలయంలోకి రావడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. భక్తులకు కనీసం ఆ తెలివి కూడా లేదా అని ఆగ్రహం వ్యక్తమవుతోంది.

తిరుమలలో తండేల్ టీం.. సాయి పల్లవి ఎంత చూడముచ్చటగా ఉందో

తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు మొబైల్స్, నిషేధిత వస్తువులతో పాటు పాదరక్షలు కూడా లోపలికి తీసుకురాకుండా చూడాల్సిన బాధ్యత భద్రతా సిబ్బందిదే. కానీ కొందరు భక్తులు పాదరక్షలతోనే మహాద్వారం వరకు రావడంతో భద్రతా సిబ్బంది నిర్లక్ష్యం బయటపడింది అంటున్నారు. సాధారణంగా శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు వైకుంఠ క్యూ కాంప్లెక్స్ గుండా వెళ్లాలి. అక్కడ భద్రతా సిబ్బంది భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. ఒకవేళ మొబైల్స్, నిషేధిత వస్తువులు, పాదరక్షలు ఉంటే వాటిని అక్కడే తీసుకుంటారు.



ఆ తర్వాతనే భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. కానీ తనిఖీల సమయంలో ఈ పాదరక్షల్ని గుర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. మహాద్వారం దగ్గర ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి వారిని అడ్డుకున్నారు. దాంతో భక్తులు అక్కడే పాదరక్షలు వదిలి ఆలయంలోకి వెళ్లారు. ఈ పాదరక్షల అంశంపై విమర్శలు వస్తున్నాయి.. టీటీడీ భద్రతా సిబ్బంది మరోసారి ఇలా జరగకుండా చూసుకోవాలంటున్నారు.

# పరువు తీస్తా... చంపేస్తా... విజయశాంతి ఫ్యామిలీకి బెదిరింపులు



హైదరాబాద్: తమను చంద్రశేఖర్ అనే వ్యక్తి వేధిస్తున్నాడని.. చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయశాంతి సోషల్‌మీడియా అకౌంట్‌ని కొన్నాళ్లు మెయిన్‌టైన్ చేసిన చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడంతో తీసేశామని.. అయినప్పటికీ డబ్బులు ఇవ్వాలంటూ అతడు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతుండటంతో అతడిపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సినీ నటి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తోన్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అడిగినంత డబ్బు ఇవ్వకపోతే తమ పరువు బజారుకీడుస్తానని.. ఇద్దరిని చంపేస్తానని చంద్రశేఖర్ అనే వ్యక్తి బెదిరిస్తున్నాడంటూ విజయశాంతి దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అయిన విజయశాంతికే ఇలాంటి బెదింరిపులు రావడం హాట్‌టాపిక్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే... విజయశాంతి భర్త శ్రీనివాస్ ప్రసాద్‌కు కొన్నాళ్ల క్రితం చంద్రశేఖర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తాను సోషల్‌మీడియాలో ప్రమోషన్స్ చేస్తానని చెప్పడంతో విజయశాంతి అకౌంట్ మెయిన్‌టైన్ చేయాలని శ్రీనివాస్ కోరారు. కొద్దిరోజుల పాటు విజయశాంతి గురించి సోషల్‌మీడియాలో ప్రచారం చేయాలని.. పనితీరు నచ్చితే కాంట్రాక్ట్ చేసుకుందామని చెప్పారు. ఆ కాలానికి కూడా వారు అతడికి బాగానే ముట్టజెప్పారు. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు.మరోవైపు తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు చంద్రశేఖర్. దానికి ఆయన స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్న విజయశాంతి ఇటీవలే ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు చేపట్టారు. మరోవైపు కళ్యాణ్‌రామ్ హీరోగా తెరకెక్కిన అర్జున్ సా/సా వైజయంతి'లో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రానికి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించారు. సమ్మర్ స్పెషల్‌గా ఈ నెల 18న ఈ సినిమా రిలీజ్ కానుంది.

# పొలం పనుల్లో రైతులు.. పొదల మాటున వింత శబ్దాలు.. తీరా చూస్తే..!



అమరావతి : రైతులు తమ పంటపొలంలో పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంతో పెద్దపెద్ద వింత శబ్దాలతో ఓ ప్రాణి పొదల్లో నుండి వారిపైకి దూసుకు వస్తుంది. వింత శబ్దాలతో తమవైపు వస్తున్న ఆ ప్రాణి ఏంటో తెలియక భయంతో ఒకసారి ఉలిక్కిపడ్డారు రైతులు. ఆ తరువాత కొద్ది క్షణాలకు తేరుకుని చూసేసరికే అప్పటికే వారి ముందు 15 అడుగుల పొడవుతో నల్లని మచ్చలతో భయంకరంగా పడగ విప్పి బుసలుకొడుతూ తమ ముందు ప్రత్యక్షమైంది ఓ గిరినాగు. దీంతో ఒక్కసారిగా చూసిన రైతులు పరుగు అందుకున్నారు.పొలం పనుల్లో ఉన్న తమకు అకస్మాత్తుగా ఎదురైన గిరినాగు ఘటన ఒక్కసారిగా బెంబేలెత్తించింది. తమ ముందు బుసలు కొడుతూ ప్రత్యక్షమైన గిరినాగు బారి నుండి ఎలాగైనా తప్పించుకోవాలని రైతులు పరుగుపరుగున అక్కడ నుండి వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే పాము కూడా ఆ అలజడికి వారిని కొంతదూరం వెంబడించింది. దీంతో రైతులు ధైర్యం తెచ్చుకుని కొంతదూరం వెళ్లిన తరువాత వెనుదిరిగి చూశారు. అయితే పాము ఏ మాత్రం తగ్గకుండా బుసలు కొడుతూ ఎగిరెగిరి పడుతూ హోల్ చల్ చేస్తూనే ఉంది.ఇదంతా గమనిస్తున్న ప్రక్క పొలాల్లోనే మరికొందరు రైతులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గంభీరంగా విరుచుకుపడుతున్న పదిహేను అడుగుల గిరినాగును నిలువరించాలి అని తీవ్ర చర్చ, ఆందోళనలు రైతుల మధ్య నెలకొన్నాయి. కొందరు కొట్టి చంపుదామని అంటుంటే, మరికొందరు వద్దు.. వద్దు.. మన ముందున్న పాము సాక్షాత్తు శివుడి మెడలో ఉండే నాగుపాము ప్రతిరూపం, అలాంటి పామును చంపి మనం పాపం మూట కట్టుకోవద్దని సూచించారు. అప్పటికే అరగంట అవుతుంది.మరోవైపు గిరినాగు క్షణక్షణానికి రెచ్చిపోయి ప్రవర్తిస్తుంది. ఇంకా ఆలస్యం చేస్తే తమ ప్రాణానికి హాని జరుగుతుందని భావించి ప్రక్క గ్రామమైన కొప్పులవానిపాలెంకు చెందిన కృష్ణ అనే స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇచ్చి తొందరగా రావాలని కోరారు. అలా స్నేక్ క్యాచర్ వచ్చే వరకు రైతులు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. ఇంతలో స్నేక్ క్యాచర్ కృష్ణ వచ్చి గిరినాగును చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నాడు. తర్వాత కృష్ణ ప్రక్కనే ఉన్న కొండ ప్రాంతంలో వదిలిపెట్టి గిరినాగును కాపాడాడు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.విజయనగరం జిల్లా వేపాడ మండలం చినదుంగాడ శివారు కొమ్మునేని కృష్ణ సన్యాసినయుడు పంట పొలాల్లో జరిగిన ఈ ఘటన జిల్లాలో తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రాంతమంతా కొండవాలు ప్రాంతం కావడంతో పాటు గిరినాగులు అధికంగా సంచరించే ప్రాంతం కూడా ఇదే కావడం విశేషం. గిరినాగులు వాతావరణ పరిస్థితులు బట్టి తరుచూ కొండ ప్రాంతం నుండి మైదాన ప్రాంతంకు వచ్చి రైతుల చేతిలో ప్రాణాలు తీసుకుంటున్నాయి అంటున్నారు స్నేక్ క్యాచర్ కృష్ణ. గిరినాగు వంటి అరుదైన పాము జాతులను పర్యావరణ సమతుల్యత కోసం కాపాడటం అవసరమని, దయజేసి ఎవరూ చంపకుండా తమకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు స్నేక్ క్యాచర్.

# పవన్ కుమారుడు మార్క్ శంకర్‌కు స్పెషల్ ట్రీట్‌మెంట్..



అమరావతి : సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ చిన్న కొడుకు మార్క్ శంకర్ గాయపడిన విషయం అందరికీ తెలిసిందే. అయితే గాయాలు నుంచి కోలుకున్న మార్క్ శంకర్ ప్రస్తుతం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు తెలుస్తోంది. అయితే మార్క్ శంకర్ హాస్పిటల్ ఖర్చులపై ప్రస్తుతం ఓ చర్చ నడుస్తోంది. మార్క్ శంకర్‌కు అందించిన వైద్యానికి లక్షల్లో ఖర్చు అయినట్టు అందరూ భావిస్తున్నారు.స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో మార్క్ చేతులకు, కాళ్లకు చిన్నపాటి గాయాలు కావడంతో దట్టమైన నల్లటి పొగ పీల్చినట్టు వైద్యులు చెబుతున్నారు. దీని కోసం వైద్యులు బ్రోన్కో స్కోపీ అనే ట్రీట్‌మెంట్‌ని మార్క్ శంకర్‌కి అందించినట్టు తెలుస్తోంది. ఇదేదో కొత్త ట్రీమ్‌మెంట్‌లా ఉంది దీనికి ఎన్ని లక్షలు ఖర్చు అయ్యుంటాయో అనుకుంటున్నారేమో కాదా..కానీ ఈ ట్రీట్ మెంట్‌కు అయిన ఖర్చు ఎంతో తెలుస్తే మీరు షాక్ అవుతారు.ఈ బ్రోన్కో స్కోపీ ట్రీట్‌మెంట్‌కు అందించేందుకు కేవలం రూ.4 వేల నుండి 30 వేలు మాత్రమే వైద్యులు ఛార్జ్ చేస్తారంటా. అసలు ఈ ట్రీట్ మెంట్ ఎందుకు చేస్తారంటే. పేషెంట్ ఏవైన విషవాయువులు పీల్చుకొని అవి లంగ్స్ లోకి చేరితే ..వాటిని తొలగించి స్వచ్ఛమైన ఆక్సిజన్ ని అందించేందుకు ఈ ట్రీట్‌మెంట్ చేస్తారట. అయితే ప్రమాదం జరిగిన 30 నిమిషాల లోపే ఈ ట్రీట్‌మెంట్ అందించాలని.. లేకపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. అయితే స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో మార్క్ శంకర్ నల్లటి పొగను పీల్చారని దాన్ని తొలగించేందుకు ఈ ట్రీట్‌మెంట్ అందింనట్టు తెలుస్తోంది.ఇక తన కుమారుడికి ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సింగపూర్ బయల్దేరి వెళ్లారు. హాస్పిటల్‌లో ఉన్న మార్క్ శంకర్‌ను చూసి. అక్కడి వైద్యులతోనే మాట్లాడారు. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. పవన్ కల్యాణ్‌తో పాటు మెగాస్టార్ చిరంజీవి కూడా సింగపూర్ వెళ్లారు. ప్రస్తుతం ఇద్దరూ సింగపూర్ లోనే ఉన్నట్టు తెలుస్తుంది. మార్క్ శంకర్ ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోకపోవడంతో అతన్ని హైదరాబాద్ తీసుకురావడానికి మరో రెండు మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కొండెక్కిన పసిడి.. ఇక బంగారం కొనడం కష్టమే.. ఎంత పెరిగిందో తెలిస్తే.!



హైదరాబాద్: లకారానికి నాలుగంటే నాలుగే అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితేశా%ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీశా% పదండి ముందుకు అంటోంది పసిడి. అయితే ఆ ఒక్కటి జరిగితే మాత్రం పుత్తడి రేటు పడే చాన్స్ ఉందంటున్నారు అనలిస్టులు. ఇంతకీ ఏంటది? కొన్నాళ్లుగా నాన్‌స్టాప్ రన్నింగ్ చేసిన పసిడి రేట్లకు ఈమధ్య కాస్తా బ్రేకులు పడ్డాయి. బంగారం ధరలు కొద్దిగా దిగొచ్చాయి. అయితే మళ్లీ ఒక్కసారిగా గోల్డ్ రేట్లు భగ్గుమని ఆల్ టైమ్ హైకి చేరాయి. లక్ష రూపాయలకు చేరువ అయింది బంగారం. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.96,540కి చేరింది. గత మూడు రోజుల్లో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ స్పీడ్ చూస్తుంటే లక్షను దాటేలా కనిపిస్తోంది. 2 రోజుల్లోనే 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 6 వేల దాకా పెరిగింది. ఇక వెండి కిలో ధర రూ.95,500 పలుకుతోంది.గత వారం బంగారం ధరలు భారీగా తగ్గినట్లే కనిపించింది. తులం బంగారం కొందామని వినియోగదారులు ప్లాన్ చేసుకునే లోపే మళ్లీ గోల్డ్ రేట్లు విపరీతంగా పెరిగాయి. ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం సుంకాల సమరాన్ని కొనసాగించారు. ఆ దేశంపై ఏకంగా 145 శాతం టారిఫ్‌లను విధించారు. దానికి ప్రతిగా చైనా కూడా అమెరికాపై 125 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాలు ఆర్థిక అనిశ్చితికి కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడం..పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు.అయితే పెరుగుట విరుగుట కొరకే అన్నట్లు బంగారం రేటు తగ్గే అవకాశం ఉందనే విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. అమెరికా, చైనా ట్రేడ్ వార్‌తో ప్రపంచ ఆర్థిక పరిస్థితి తల్లకిందులు అవుతోంది. అమెరికాను ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణ భయాలు అలుముకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌ఫ్లేషన్ పెరిగితే, దాన్ని ఎదుర్కోవడానికి ఉన్న ఏకైక ఆయుధం బంగారం మాత్రమే. ఎందుకంటే బంగారాన్ని హెడ్జ్ ఫండ్‌గా ఉపయోగిస్తారు.వజ్రాన్ని వజ్రమే కోస్తుందన్నట్లు ఈ బంగారం నిల్వలేశా%గోల్డ్ రేట్లు తగ్గించవచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అన్ని దేశాలను అతలాకుతలం చేస్తున్న సుంకాల సమరంతో ద్రవ్యోల్బణం విరుచుకుపడే అవకాశం కనిపిస్తోంది. అదే గనుక జరిగితే ప్రపంచ దేశాల్లో ధరలు ఒక్కసారిగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. దానికి అడ్డుకట్ట వేసేందుకు చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు ఓ ఐదారు వేల టన్నుల గోల్డ్‌ను ప్రపంచ మార్కెట్‌లో అమ్మకానికి పెడితే.. గోల్డ్ రేట్లు ఒక్కసారిగా ఢమాల్‌మనే పరిస్థితి కూడా రావొచ్చనేది విశ్లేషకుల అంచనా. అయితే పరిస్థితులు ఎటు దారితీస్తాయో ఇప్పుడే చెప్పలేమంటున్నారు నిపుణులు

# పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి సంతాపం!



హైదరాబాద్: పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం తెలిపారు. రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని సీఎం రేవంత్ అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రాస్థిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, వనజీవి రామయ్య మృతి సమాజానికి తీరని లోటుని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచిన వ్యక్తి రామయ్య అని హరీష్ రావు అన్నారు.ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య గారి మృతి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.రామయ్య మృతిపై అటు ఏపీ మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వనజీవి రామయ్య మరణం బాధాకరం అన్నారు. "వృక్షో రక్షతి రక్షితః" అన్న ఆయన జీవన సందేశమే ఆయన జీవిత సారాంశమని తెలిపారు. చెట్లను మన వంశపారంపర్యంగా భావించి, వాటిని సంరక్షించడం ద్వారా మన భవిష్యత్తును కాపాడతామని చెప్పిన ఆయన, అసలైన పర్యావరణ యోధుడని లోకేష్ తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని మనందరం అనుసరిస్తేనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని లోకేష్ అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. వనజీవి రామయ్య గారి మరణం బాధాకరం. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించిన వ్యక్తి పద్మశ్రీ వనజీవి రామయ్య. ఈయన శనివారం(ఏప్రిల్ 12) తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. కోటి మొక్కలు నాటి ఇంటి పేరును వనజీవిగా మార్చుకున్న వ్యక్తి దరపల్లి రామయ్య. ఆయన సేవలకు గాను 2017లో కేంద్ర ప్రభుత్వం రామయ్యను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

# పట్టాలెక్కనున్న కొత్త బుల్లెట్ రైలు.. మూడున్నర గంటల్లోనే 840 కి.మీ..! ఎక్కడంటే?



అమరావతి : గత కొన్నేళ్లుగా భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందే భారత్, హై స్పీడ్ రైల్, మెట్రో వంటి అత్యాధునిక రైళ్లు ఒక్కొక్కటిగా పట్టాలపైకి ఎక్కి ప్రయాణికులకు సౌకర్యవంతమైందే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. అంతేకాకుండా దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో అభివృద్ధి చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే దేశంలో బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముందుగా ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్వే కారిడార్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలోనే భారతదేశ తొలి హైస్పీడ్ రైలు తయారీకి రంగం సిద్ధం అయింది.ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసి నుండి రాజధాని న్యూఢిల్లీకి బుల్లెట్ రైలును నడపడానికి భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ నుండి దాదాపు 840 కి.మీ దూరంలో ఉన్న వారణాసికి ప్రయాణం అంత సులభం కాదు. రైలు అయినా, బస్సు ప్రయాణం అయినా, రోడ్డు ప్రయాణం అయినా, వారణాసి చేరుకోవడం అలసిపోయేలా చేస్తోంది. విమాన ఛార్జీలు ఖరీదైనవి కాబట్టి, అందరూ దీనిని ఉపయోగించుకోలేరు. ఇప్పుడు బుల్లెట్ రైలులో కేవలం మూడున్నర గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.బుల్లెట్ రైలు ఉత్తరప్రదేశ్‌కు ఒక వరం లాంటిది. మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ నుండి వారణాసి వరకు బుల్లెట్ రైలు త్వరలో పరుగలు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ-వారణాసి మధ్య ప్రయాణాన్ని కేవలం మూడున్నర గంటల్లో పూర్తి చేయవచ్చు. రెండు నగరాల మధ్య 12 స్టేషన్లు ఉంటాయి. ఈ రైలు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మధుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్, భడోహి మీదుగా వారణాసిలోని మండుదిహ్ స్టేషన్‌కు వెళ్తుంది.ఢిల్లీ నుండి వారణాసి దూరం 840 కి.మీ. ప్రస్తుతం ఈ మార్గంలో రైలులో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఢిల్లీ-వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్ పనులు 2029 నాటికి పూర్తవుతాయి. దీని మొత్తం వ్యయం రూ.43 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే వారణాసి నగరం వరకు ఈ మార్గంలో పనులు పూర్తయిన తర్వాత, ఈ మార్గంలో ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకు ఒక బుల్లెట్ రైలు నడుస్తుంది. ఢిల్లీ నుండి వారణాసితో సహా ఉత్తరప్రదేశ్‌లోని అనేక నగరాలకు చేరుకోవడం సులభం అవుతుంది.బుల్లెట్ రైలు కోసం ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్‌లో కొత్త భూగర్భ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీని కోసం 15 కి.మీ సొరంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో, యూపీ రాజధాని లక్నోలోని బుల్లెట్ రైలు స్టేషన్ అవధ్ క్రాసింగ్ సమీపంలో ఉంటుంది. ఈ స్టేషన్ అమౌసి విమానాశ్రయం, చార్‌బాగ్ రైల్వే స్టేషన్ మధ్య నిర్మించనున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# ఆ వార్తలను నమ్మవద్దు- ప్రయాణికులకు రైల్వే శాఖ సూచన



అమరావతి :తత్కాల్, ప్రీమియం తత్కాల్ టికెట్ బుకింగ్ సమయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తిన కథనాలు, విస్తృత ప్రచారంపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. టికెట్ బుకింగ్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని, అలాంటి ప్రతిపాదనలు ఏవీ కూడా లేవని తేల్చిచెప్పింది.తత్కాల్ టికెట్ బుకింగ్ విధానంలో ఇండియన్ రైల్వేస్ కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ సవరణలు చేసిందంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ కొత్త మార్పులు ఈ నెల 15వ తేదీ నుంచి అమలులోకి వస్తుందంటూ కథనాలు వెల్లువెత్తాయి.తత్కాల్ టికెట్ల బుకింగ్‌లో ప్రయాణికుల నుంచి భారీగా డిమాండ్ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో దీనికి అనుగుణంగా మార్పులు చేయాలని నిర్ణయించిందనేది ఆయా కథనాల సారాంశం. టికెట్ బుకింగ్, టైమ్ టేబుల్, వాటి రద్దు.. వంటి విధానాల్లో మార్పులు రైల్వే శాఖ మార్పులు చేసిందంటూ ప్రచారం సాగింది.దీని ప్రకారం చూస్తే- ప్రీమియం తత్కాల్ టికెట్ల బుకింగ్ ఉదయం 10:30 గంటలకు ప్రారంభమౌతుంది. ఉదయం 11 గంటలకు తత్కాల్ ఏసీ క్లాస్ టికెట్ల బుకింగ్, మధ్యాహ్నం 12 గంటలకు నాన్-ఏసీ/స్లీపర్ క్లాస్ టికెట్ల జారీ మొదలవుతుంది. ముందు రోజే తత్కాల్ టికెట్‌ను బుక్ చేసుకునే విధానంలో ఎలాంటి మార్పు చేయలేదు.ఈ కథనాలు, ప్రచారంపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. తత్కాల్, ప్రీమియం తత్కాల్ టికెట్ల బుకింగ్ విధానంలో ఎలాంటి సవరణలు చేయలేదని వెల్లడించింది. టికెట్ బుకింగ్ నియమాలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుదోవ పట్టించే సోషల్ మీడియా పోస్ట్‌లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.తత్కాల్, ప్రీమియం తత్కాల్ టికెట్ బుకింగ్ సమయాల్లో ఎలాంటి మార్పు లేదని, అవి యథావిధిగా కొనసాగుతాయని తెలిపింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం- ప్రయాణ తేదీకి ఒక రోజు ముందు తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని వివరించింది. ఏసీ క్లాస్ 2ఏ/3 ఏ/సీసీ/ఈసీ/3ఈల్లో ఎలాంటి మార్పులు లేవని పేర్కొంది.తత్కాల్ టికెట్ బుకింగ్ ఎప్పట్లాగే- ప్రయాణానికి ముందు రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభవవుతుంది. నాన్ ఏసీ కోసం తత్కాల్ టికెట్ బుకింగ్ ప్రయాణానికి ముందు రోజు ఉదయం 11 గంటలకు మొదలవుతుంది. ప్రయాణికులు అధికా రిక ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తత్కాల్ ఇ టికెట్లను బుక్ చేసుకోవచ్చు.

# ఆక్వా రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్-ట్రంప్ దెబ్బ వేళ..!



న్యూఢిల్లీ : ఆక్వా రంగంపై ఆధారపడిన లక్షలాది రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని భారీగా పెంచేసిన నేపథ్యంలో ఎగుమతులు జరగక ఇబ్బందులు పడుతున్న వేళ రొయ్యల రైతులు అడిగిన ఓ డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో రాష్ట్రంలో రొయ్యల తయారీ రైతులకు ఊరట దక్కబోతోంది. ఈ మేరకు రొయ్యల మేత తయారీ దారుల నుంచి ప్రకటన వెలువడింది.రాష్ట్రంలో ఓవైపు అమెరికాకు ఎగుమతులు ఆగిపోయి రొయ్యల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమయంలో రొయ్యల మేత ధర తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంతో రొయ్యల తయారీ దారులతో సమావేసాలు నిర్వహించిన ప్రభుత్వం.. వారిని ధర తగ్గించేందుకు ఒప్పించింది. దీంతో రాష్ట్ర రొయ్యల మేత తయారీదారుల సంఘం అధ్యక్షుడు బీద మస్తాన్ రావు కీలక ప్రకటన చేశారు.రాష్ట్రంలో రొయ్యల మేత ధరల్ని కిలోకు 4 రూపాయల చొప్పున తగ్గిస్తున్నట్లు బీద మస్తాన్ రావు ప్రకటన చేశారు. దీంతో రొయ్యల రైతులు ఇకపై కొనుగోలు చేసే మేతపై ఈ మేరకు ధర తగ్గబోతోంది. ప్రస్తుతం ఎగుమతులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం జోక్యంతో రొయ్యల మేత ధర తగ్గడం రైతులకు ఊరటనిస్తోంది. అమెరికాకు ఎగుమతుల విషయంలో ఇప్పట్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఆలోపు దేశీయంగా ఇతర రాష్ట్రాలకు రొయ్యల ఎగుమతులు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ.. ప్రభుత్వానికి, వరంగల్ సీపీకి హైకోర్టు నోటీసులు!

హైదరాబాద్: ఏప్రిల్ 27వ తేదీన వరంగల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహించాలని భావిస్తున్న క్రమంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో దీనిపై విచారణ జరిపిన హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు వరంగల్ పోలీస్ కమీషనర్ కు నోటీసులు జారీ చేసింది. సభకు అనుమతిని ఎందుకు నిరాకరించారో పూర్తి వివరాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.




**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు**

అత్యంత ఘనంగా లక్షలాది మందితో సభ నిర్వహించి మళ్లీ ప్రజాక్షేత్రంలో దూకుడుగా వెళ్లాలని భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద సభను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుంది. అక్కడ రైతులతో మాట్లాడి నిర్వహణకు కావలసిన నో అబ్జెక్షన్ పత్రాలు కూడా తీసుకుంది. ఇక సభ నిర్వహణ కోసం శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం తదితర ఇతర విషయాలతో పర్మిషన్ కోసం బీఆర్ఎస్ నేతలు పోలీసులను ఆశ్రయించారు.

**హైకోర్టుకు బీఆర్ఎస్ నేతలు**

ఇప్పటికే మార్చి 28వ తేదీ తో పాటు, ఏప్రిల్ 4వ తేదీన రెండుసార్లు సభ అనుమతి కోసం పోలీసులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పోలీసులు ఇప్పటివరకు ఎటు తేల్చుకోకపోవటంతో బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం మేరకు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో హైకోర్టు నిన్న విచారణ జరిపింది.

**హైకోర్టులో ఇరు వర్గాల వాదనలు**

తాము సభ నిర్వహించుకోవడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నామని, రైతుల వద్ద నుండి కూడా నిరభ్యంతర పత్రాలను తీసుకున్నామని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. ప్రభుత్వం తరపు న్యాయవాది సభకు అనుమతి ఇవ్వడానికి ఇంకా కొన్ని అంశాలను పరిశీలించవలసి ఉందని, ఇంటెలిజెన్స్ నివేదికతో పాటు శాంతిభద్రతల సమస్యలు, పార్కింగ్, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

**పూర్తి వివరాలు సమర్పించాలన్న హైకోర్టు**

దీంతో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు సభ అనుమతి విషయంలో పూర్తి వివరాలను కోర్టుకు సమర్పించాలని సూచించింది. ప్రభుత్వానికి , వరంగల్ సిపి కి ఆదేశాలు జారీ చేస్తూ ఈ పిటిషన్ పై విచారణను ఏప్రిల్ 17వ తేదీకి వాయిదా వేసింది. బీఆర్ఎస్ నేతలు సభకు అనుమతి విషయంలో కోర్టును ఆశ్రయించినా సరే టెన్షన్ పడుతున్నారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు గోరంట్ల మాధవ్-వరుస ట్విస్ట్‌ల తర్వాత రిమాండ్..!

అమరావతి : వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వీరందరినీ రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకూ వరుస ట్విస్టులు చోటు చేసుకున్నాయి.వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు మొన్న అరెస్టు చేసారు. అయితే ఆయన్ను పోలీసు స్టేషన్ కు తరలిస్తుండగా.. మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి అడ్డుకున్న వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడికి యత్నించారు. దీంతో ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను కాపాడిన పోలీసులు.. ఈ వ్యవహారంలో గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను నిన్న మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు గుంటూరు పోలీసులు సిద్దమయ్యారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను క్రిమినల్ గా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారంటూ గోరంట్ల మాధవ్ ఎదురుతిరిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో చివరికి ఆయన్ను మీడియా ముందు ప్రవేశపెట్టకుండానే వైద్య పరీక్షలు చేయించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ చేబ్రోలు మాధవ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీంతో గుంటూరు కోర్టు న్యాయమూర్తి రెండు వారాల రిమాండ్ విధించారు. అయితే రిమాండ్ పై



గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిని నెల్లూరు కోర్టుకు తరలించాలని ఆదేశించారు. కానీ అక్కడ ఏర్పాట్లు సరిగా లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు జడ్జి దృష్టికి తెచ్చారు. దీంతో న్యాయమూర్తి నెల్లూరు జైలుకు కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలుకు వీరిని తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో వీరిని అర్ధరాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు.

# హైకమాండ్ నిర్ణయం శిరోధార్యం

అమరావతి : వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది తమిళనాడు. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకే ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. కొత్తగా ఆవిర్భవించిన టీవీకే సైతం పూర్తిస్థాయిలో ఈ ఎన్నికల బరిలో దిగబోతోండటం వల్ల త్రిముఖ పోటీ ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది.

**ఈక్వేషన్లు మళ్లీ మారాయి..**

ఈ పరిస్థితుల్లో తమిళ రాజకీయాల్లో ఈక్వేషన్లు మళ్లీ మారాయి. ఇటీవలే ఢిల్లీలో అమిత్ షా- మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకుంది భారతీయ జనతా పార్టీ. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.



**రాష్ట్రస్థాయిలో చర్చలు సైతం..**

ఈపీఎస్ ఢిల్లీ పర్యటనకు ముందు.. అన్నాడీఎంకే- బీజేపీ మధ్య రాష్ట్రస్థాయిలో చర్చలు సైతం జరిగాయి. బీజేపీ సానుకూల సంకేతాలను కూడా పంపించింది. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి వ్యక్తిగతంగా ఈపీఎస్‌కు ఇష్టం లేకపోయినప్పటికీ- రాజకీయ మనుగడ కోసం తప్పనిసరి పరిస్థితులు, బీజేపీ హైకమాండ్ నుండి వస్తోన్న ఒత్తిళ్ల కారణంగా పళనిస్వామి తన మనసు మార్చుకున్నట్లు చెబుతున్నారు.

**బీజేపీ ప్రభావం..**

2016లో జయలలిత కన్నుమూయడం, పార్టీలో చీలిక ఏర్పడిన పరిస్థితుల్లో ఏఐఏడీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో అన్నాడీఎంకే ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై బీజేపీ ప్రభావం ఉందనే విమర్శలు సైతం వ్యక్తం అయ్యాయి.

**నిలువనీడ లేకుండా**

తమిళనాడులో 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘన విజయం సాధించిన అనంతరం ఈక్వేషన్లు మారిపోయాయి. బీజేపీకి దూరం అయ్యారు ఈపీఎస్. 2023 సెప్టెంబర్‌లో పొత్తు తెంచుకున్నారు. 2024 నాటి లోక్‌సభ, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ డీఎంకే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఏఐఏడీఎంకేను నిలువనీడ లేకుండా చేసినట్టయింది.

**దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమి..**

అదే సమయంలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమికి నాయకుడిగా ఎదుగుతోండటంతో పళనిస్వామి పునరాలోచనలో పడ్డారు. స్టాలిన్, ఆయన తనయుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ దూకుడుకు బ్రేకులు వేయాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తప్ప మరో మార్గం లేదనే నిర్ణయానికొచ్చారు. పొత్తులకు సై అన్నారు.

**పొత్తును స్వాగతించిన పురంధేశ్వరి..**

ఈ పరిణామాలపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడారు. పొత్తును స్వాగతించారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలే శిరోధార్యమని వ్యాఖ్యానించారు. పార్టీ శ్రేయస్సు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు నిర్ణయాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.

**సహజ భాగస్వామ్యం..**

బీజేపీ-ఏఐఏడీఎంకే సహజ భాగస్వామ్యపక్షాలని పేర్కొన్నారు పురంధేశ్వరి. దురదృష్టవశాత్తు 2021 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో తాము కలిసి పోటీ చేయలేకపోయామని అన్నారు. ఇప్పుడు అమిత్ షా ఈ విషయంలో చాలా శ్రద్ధ చూపారని, ప్రత్యేకంగా దృష్టి సారించారని చెప్పారు. తమిళనాడులో ఉమ్మడి శత్రువును ఎదుర్కొనడానికి ఉమ్మడి అజెండాతో పోరాడాల్సి ఉందని పేర్కొన్నారు.

**విచ్చలవిడిగా అవినీతి..**

డీఎంకే ప్రభుత్వంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, దీనికి వ్యతిరేకంగా తాము పోరాడుతున్నామని పురందేశ్వరి చెప్పారు. డీఎంకేను ఓ విభజన పార్టీగా అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో డీఎంకేకు ఓటమ తప్పదని, అక్కడ బీజేపీ- ఏఐఏడీఎంకే సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటవుతుందంటూ ధీమా వ్యక్తం చేశారు.

# Time to look beyond 'dukandaari'

In a rare moment of candid introspection, Commerce Minister Piyush Goyal sparked a much-needed debate on the true direction of India's booming start-up ecosystem. The Minister's comments should be seen as a call to action — not condemnationIt's not very often that an important Union Minister makes a statement of honest introspection as Commerce Minister Piyush Goyal did recently at the conclave of the start-ups. Unfortunately, given the nature of social media debates, a serious economic issue has come to be embroiled in fisticuffs between pro-government and anti-government troll creatures.First, it's important to know what the Minister said in his very candid interaction with the business community. Goyal showed a slide comparing start-ups in India and China, and said that Indian start-ups are busy making food delivery apps, fancy ice cream and cookies, instant grocery delivery, betting and fantasy sports apps and reels and influencer economy, whereas businesses in China are working on "EV and battery tech, semiconductors and AI, robotics and automation, global logistics & trade and deep tech & infrastructure."Those who thought that the Minister was deriding his own government's policy should not be under any illusion that Piyush Goyal would have spoken these words without the approval of his boss.He set aside the talking points given by the Ministry and brought out his text, probably with the approval of the Prime Minister's Office. Goyal must have been chosen for the task because he belongs to the business community and his chartered accountancy firm audits accounts of some of the biggest business houses. Through his message, he delivered the Prime Minister's angst




at India's business not meeting the government's expectations.He was ruthless in saying, "What are India's start-ups of today? We are focused on food delivery apps, turning unemployed youths into cheap labour so the rich can get their meals without moving out of their house." After Goyal's address, the industry has been rallying to assure the government. Instead of drowning it in the cacophony caused by social media, it's important to understand what the Minister said.India's start-up ecosystem is the third largest in the world after the United States and China — however, the first two, to use words from the Minister's lexicon, are not in the business of creating mere 'dukandaars' (shopkeepers). After all, the success stories of Indian start-ups like Flipkart, Zomato, Swiggy, Myntra, Blinkit and Zepto are all in end shops — 'dukes' with a delivery army largely of men and a few women.It's important to understand what the expected contributions from start-ups is. While there could be a long list, there are a few points to focus on. First and foremost, job creation — provide employment opportunities, especially for skilled youth. Contribute to reducing unemployment rates.Next is innovation and R&D — drive research, innovation, and technological advancement. Influence larger industries to innovate. Third, boost to entrepreneurship, inspire entrepreneurial culture and spirit, encourage risk-taking and creativity.And of course, GDP growth — that is, contribute to national income through new business activities and help boost exports and attract foreign investment. The Minister's angst is that our start-up ecosystem may not have contributed on any of the four counts despite its founders making it big. The Minister's jibe of 'dukans' could also be understood from the fact that the Indian start-ups which have made it big are more geared towards domestic ingestion-focused segments. On the other hand, the Chinese are competing in the global market.The technological competence of the Chinese companies has been displayed best in the launch of DeepSeek, its AI model created at a fraction of the budget estimated worldwide.The malaise lies in the lack of investment in research and development (R&D). While India compares unfavourably with the other economic powers it wants to compete with, the malady is deeper.The private sector here has left the responsibility of research to the government.India spends just 0.64 per cent of GDP on research and development, considerably lower than that spent by China (2.41 per cent) and the US (3.47 per cent). Worse is the fact that the private sector in India contributes just 36.4 per cent of the spending on R&D.On the other hand, in China 77 per cent of the total R&D expenses comes from the private sector; the US is just a notch below with 75 per cent.At whose door do we blame? Shaadi.com founder Anupam Mittal said, "From AI & space tech to material science, Indian entrepreneurs are ready to take on the world. But capital & the eco-system for growth & commercialisation are severely lacking. Founders can do most things but not everything."This brings focus to the established corporations and how much has been spent on the R&D.Each of the answers would come with a question, but the fact is, as Goyal has said, our start-up ecosystem, despite a fancy name and garb in nature, has remained a traditional 'dukan' — a trading shop.The Minister has started a debate; let's see what conclusion it brings. Commerce Minister Piyush Goyal's blunt critique of India's start-up ecosystem sparked necessary introspection. His comparison with China highlighted a stark contrast: while Indian start-ups thrive on convenience-based models, Chinese firms push deep-tech frontiers. Goyal's remarks reflect broader concerns about the lack of innovation, limited R&D investment, and insufficient private sector contribution. Though India boasts the world's third-largest start-up ecosystem, its impact on job creation, technological advancement, and global competitiveness remains questionable. The Minister's comments should be seen as a call to action — not condemnation. The debate he triggered must now lead to meaningful policy shifts and corporate accountability in innovation.

# Yunus's gambit with China

Yunus faces mounting accusations of aligning with extremist forces, alienating traditional allies like India, and stoking regional tensions for political survival. Has the icon of empowerment become the architect of instability?On 10th December 2006, accepting the Nobel Prize, Bangladeshi economist and businessman, Muhammad Yunus, said, "A human being is born into this world fully equipped not only to take care of him or herself, but also to contribute to enlarging the wellbeing of the world as a whole.Some get the chance to explore their potential to some degree, but many others never get any opportunity, during their lifetime, to unwrap the wonderful gift they were born with." Less than twenty years later, Muhammad Yunus was to get that providential opportunity to walk the talk on a far larger canvas for his country and its citizens as the 'Chief Adviser of Bangladesh', following the bloody ouster of Sheikh Hasina.Immediately, he faced many choices that would test the honesty of his words given at the same Nobel Prize acceptance speech like, "Terrorism must be condemned in the strongest language. We must stand solidly against it and find all the means to end it."Sadly, as things soon unfolded, he sided with those who spoke in the language of religious extremism, supremacism and non-secularity — consequently, the Bangladeshi minorities were brazenly targeted, and the once relatively secular nation looked increasingly like its once-conjoined entity on the western side — i.e., Pakistan. Yunus had knowingly sided with the forces that had vandalised, demonised and weaponised the politics of bigotry.Tellingly, Yunus chose to 'normalise' relations with Pakistan (putting the genocidal history at the hands of Pakistanis on the back burner) with ease of visa restrictions, resumption of direct flights/maritime links etc., whilst retaining an accusatory tone with Delhi, knowing the dynamics of the hyphenated Indo–Pak equation in the region.The dismantling of the spirit that premised '1971' was seemingly not restricted to just diminishing the legacy of Mujibur Rehman and his clan — but going as far as sleeping with the persecutor (Pakistan) on the rebound. A stark gap between his initial call for 'new youth leadership' (supposedly beyond vendetta politics) as opposed to overstaying himself, has exposed his ambitious and willy politics.The youth leadership that got Yunus to power is slowly but surely getting disillusioned with unheeded calls for early elections. The 84-year-old Yunus, who had earlier toyed with the idea of starting a political party himself, seems to be disconcertingly comfortable with the idea of retaining power. His go-slow approach to honouring his word and retractions have made the student leaders and the shadowy Bangladeshi military — that had played a role in Yunus's political ascendancy in the first place — become increasingly twitchy.Even socio-economically, if unemployment was the primary driver of societal dissonance, the situation on that front is getting neglected (more like deliberately distracted) and worsening by the day. Student leaders cannot afford to give Yunus the long rope — and they are already toying with the idea of starting their political party to further their agenda, beyond reposing faith in Yunus indefinitely.This dark and brewing backdrop requires Yunus to sully the narrative with




some 'manufactured distractions/emotions' that could offer a reprieve. What better option than to provoke India — to force reactions from Delhi to legitimise his manipulative politics and relevance? Besides stoking the Sheikh Hasina bogey, pinging India also panders to subliminal religious sentiments and additionally perpetuates India's 'big brother' storyline. Herein, knowing the regional undercurrents and sensitivities, Yunus has cunningly drawn China into the admixture. Yunus's Machiavellian allusion to the 22 km strip of land in North Bengal called the Siliguri Corridor or Chicken's Neck (without naming the same) whilst on Chinese soil, was designed to rile India.His loaded assertion to the Chinese that Northeast India is "landlocked" and therefore "no way to reach out to the seas", along with the suggestions of "extension of Chinese economy" with seeming guarantees of Bangladesh as the "only guardian of the ocean for all this region", was hardly naïve. It perfectly complemented the expansionist instincts of the Chinese — and Delhi was outraged by the deliberate baiting done by Yunus.While Delhi did well to not fall for the trap and feed Yunus with reciprocal indignities that he could have twisted towards his own political and domestic distractions, at least the future course of Yunus's politics stands fully exposed.While all this diplomatic posturing and grandstanding does not take away from the building pressures by the student leaders, Bangladeshi military, or the distraught citizenry with the sliding economy — such distractions are from the playbook of undemocratic leaders who readily sacrifice the nation's long-term, for the sake of their own political short-term.Beyond Sheikh Hasina's Awami League, other national parties like the Bangladeshi National Party (BNP) or even the extremist Jamaat are getting nervous with the inordinate delay in the call for elections. Just how long will Muhammad Yunus be able to distract and manipulate emotions towards sustaining power will be tested in days to come — though Bangladeshi history is rife with coup d'etats and crippling protests that could oust Muhammad Yunus too.In its 54 years of independence (since 1971), Bangladesh has faced 29 military coups — and the recent 'emergency meetings' called by the Bangladeshi Army Chief, General Wakar uz Zaman, do not make for reassuring optics as far as Yunus is concerned. Is the China gambit Yunus's desperate attempt, in an otherwise failing reality?

# India faces sweltering summer ahead


The early onset of extreme heat, echoing patterns seen in 2022, signals a worrying shift in climate trends and raises urgent concerns for public health, agriculture, and energy infrastructure across North IndiaNorth India is experiencing a severe heatwave much sooner than anticipated this year. On Monday, 7th April, Delhi recorded its first heatwave of the season, with the temperature at the Safdarjung Observatory reaching 40.2°C. The India Meteorological Department (IMD) has released a yellow alert for the national capital and recommended that residents take essential precautions. Different areas of the city recorded even elevated temperatures, with Ridge and Aya Nagar stations noting 41°C, while Palam and Lodhi Road logged approximately 39°C. As per the IMD, the heatwave thresholds were formally reached at three prominent weather stations — Safdarjung, Ridge, and Aya Nagar — indicating the beginning of Delhi's first significant heat event of the year.What's concerning is the timing. Usually, Delhi surpasses the 40°C threshold in the second half of April. This year, the limit was surpassed in early April, echoing the pattern of 2022 when the initial heatwave occurred on 8th April. These early occurrences indicate a significant change in weather patterns and evoke serious worries for the upcoming months. Predictions indicate that temperatures will escalate in the upcoming days, with highs anticipated to increase by an additional 2 to 4°C.A slight decrease in temperatures could occur in the second week of April, yet the overall seasonal forecast appears bleak. The IMD's forecasts for April to June indicate a higher-than-average count of heatwave days. This not only threatens public health but also exerts significant strain on agriculture, water resources, and energy systems throughout the area. Historically, heatwaves in India have resulted in thousands of fatalities, with certain years experiencing severe consequences. In 1998, more than 2,500 individuals perished from severe heat conditions throughout North India, particularly in Uttar Pradesh, Bihar, and Orissa. The incident remains among the most severe heatwaves in India's history, greatly impacting impoverished rural communities that have restricted access to cooling and water resources. In 2002, approximately 1,030 fatalities were documented in Andhra Pradesh, especially in coastal areas where temperatures exceeded 48°C.A major heatwave in 2010 resulted in about 300 deaths in Gujarat and Rajasthan. Ahmedabad encountered several days with tempera-



tures surpassing 46°C, leading to conversations about managing urban heat.The 2015 heatwave ranked among the most devastating in recent history, claiming over 2,500 lives, with more than 1,700 occurring in Andhra Pradesh alone. Cities such as Hyderabad, Khammam, and Guntur experienced temperatures exceeding 47°C for several consecutive days.


# How protectionism fuels economic collapse

From ancient Rome to modern America, the impulse to wall off economies in times of crisis has proven consistently disastrous. Whether through tariff wars, currency debasement, or autarkic fantasies, economic nationalism has repeatedly triggered collapse — not recovery Politicising structural economic fundamentals always leads to chaos, as history tells us. In the early 1930s, American President Herbert Hoover faced an agonising decision.The global economy, already reeling from the crash of 1929 and the calamity of the Great Depression, presented Hoover with mounting demands from his supporters for protectionism as a means of shielding the American economy from further harm. Consequently, Hoover signed the Smoot–Hawley Tariff Act into law in 1930 — a move that would intensify the already dire global economic conditions.This decision, widely criticised in hindsight, set off a catastrophic chain reaction, exemplifying the dangerous allure of economic nationalism during times of crisis. The lessons drawn from this historic episode offer a sobering reminder of the long-term dangers of such policies, yet our leaders often fail to learn from the past.The Smoot– Hawley Tariff Act, enacted in 1930, was meant to protect American industries — particularly agriculture and manufacturing — from foreign competition. Yet, as Charles Kindleberger documented in The World in Depression 1929–1939, the tariff's effects were disastrous. While it was designed to support domestic production, it ignited a trade war in which other nations retaliated by imposing their tariffs on U.S. goods. The resulting collapse in global trade exacerbated the suffering of millions.U.S. exports, which were once a vital source of income for American farmers and manufacturers, fell precipitously. In 1929, exports stood at $5.2 billion; by 1933, they had plummeted to just $1.7 billion. This shift not only deepened the economic recession in the United States but also reverberated around the globe, extending the depression far beyond America's borders.The hidden story behind this decision is that Hoover's political and economic advisers ignored the advice of economists who



foresaw the catastrophic repercussions.A petition signed by more than 1,000 economists warned that increasing tariffs would lead to a trade war, stifling the global economy and exacerbating unemployment. Yet, Hoover prioritised his political stability.The Smoot–Hawley Act was a symptom of a broader failure to understand the interconnectedness of the world economy. Similarly, the global recession following World War I revealed the limitations of protectionism. In the 1920s, to stabilise war-torn economies, many European countries embraced tariffs to protect their nascent industries from cheap imports.This short-term solution, while intended to stabilise national economies, set the stage for a vicious cycle of retaliation and economic isolation. As Eric Hobsbawm noted in The Age of Extremes: The Short Twentieth Century, 1914–1991, "The interwar years were a period of economic chaos, made worse by the fragmentation of the global economy into protectionist blocs."What we continue to see is that history repeats itself — not out of inevitability, but through the irony of humanity's failure to learn from its past. One of the earliest examples of economic collapse, though rarely discussed today, can be found in the fall of the Roman Empire.As the Roman Empire expanded in the 2nd century CE, its need for resources grew exponentially. To fund its vast military and political apparatus, the Empire engaged in what was effectively an early form of debt accumulation and currency debasement.Roman coins were frequently alloyed with cheaper metals, diluting their value and triggering inflation. The inability to stabilise the monetary system contributed to the destabilisation of the Empire's economy, leading to a systemic collapse that weakened its ability to resist external pressures. Edward Gibbon, in The History of the Decline and Fall of the Roman Empire, described this economic turmoil as a result of "extravagance in the public and private sectors."This pattern of financial mismanagement, he suggested, undermined the very foundations of the Empire, which could no longer bear the weight of excessive spending, unsustainable taxation, and an inflated currency.Similarly, the economic troubles of ancient Greece offer a parallel cautionary tale. During the Peloponnesian War (431–404 BCE), Athens, to fund its war effort, levied excessive taxes and imposed strict trade restrictions. This, combined with the city's overreliance on its navy and the weakening of its internal markets, led to an economic crisis that eventually contributed to Athens' defeat. Donald Kagan, in The Peloponnesian War, asserts that Athens' failure to maintain a balanced and open economic system, while succumbing to protectionist pressures, accelerated its downfall.He describes the policy shifts as being rooted in "economic myopia," where short-term political goals trumped long-term economic health —much as Hoover's short-term political calculations led to the deterioration of the global economy in the 1930s.While these ancient economies were not directly connected in the same way that today's globalised world is, their struggles show that the same principles were at play. Protectionist policies, whether in the form of excessive tariffs, debt accumulation, or restrictive trade practices — repeatedly led to economic fragility.In the 1980s, the global economy once again found itself ensnared in a series of crises, including the oil shock, stagflation, and the collapse of the Bretton Woods system of fixed exchange rates. The United States, under President Richard Nixon, imposed wage and price controls in a bid to address inflation — a policy that proved ineffective and harmful to the economy.Meanwhile, the oil embargo imposed by OPEC countries pushed the price of oil to unprecedented levels, leading to a global recession.In the wake of these crises, countries once again turned to protectionist policies in an attempt to shield their domestic industries from the effects of global instability. However, this cycle of protectionism and economic isolation only served to exacerbate the global economic challenges — much as it had in the 1930s.In this context, President Trump's trade war with China and other nations, although they were given a 90-day grace period, unlike China — mirrors Hoover's protectionist actions and serves as a stark reminder of the dangers of economic isolationism. The pursuit of autarky (economic self-sufficiency) is the most destructive economic goal in recent history. As former Secretary of the US Treasury, Larry Summers told Ian Bremmer, American political scientist and author, it is the "worst, most consequential self-inflicted wound in US economic policy" since World War II.The escalating tariffs, which aim to address trade imbalances and protect American industries, could have far-reaching consequences not just for the US, but for the entire global economy. Paul Krugman has pointed out that protectionist measures often lead to a "race to the bottom," where countries retaliate with their tariffs, stifling trade, increasing prices, and ultimately harming consumers.The Great Depression, the oil crises of the 1970s, the global debt crisis of the 1980s, and the ancient economic collapses of Rome and Athens serve as grim reminders of the dangers of economic isolationism and the failure to recognise the interconnectedness of global systems. These historical episodes accentuate a bitter reality: societies are often destroyed not by external forces, but through their internal failings.This recurring theme of self-destruction, driven by short-sighted political decisions and economic nationalism, highlights the failure to learn from history. To avoid repeating past mistakes, global economic policies must shift away from protectionism and embrace cooperation. However, political short-termism today ensures we risk repeating the errors that led to the collapse of past civilisations.







# సీఎస్కే జట్టులోకి పృథ్వీ షా?.. ధోని కెప్టెన్సీలో లైఫ్ లైన్!



ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ప్రస్తుత ఐపీఎల్ సీజన్ ఒక పీడకలలా మారింది. ఈ ఏడాది ఆ జట్టు వరుస పరాజయాలను చవిచూసింది. ఆ జట్టు పరిస్థితి ఎంతగా మారిందంటే సొంత మైదానంలో కూడా గెలవడం కష్టమైంది. సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఈ ఐపీఎల్ సీజన్ కు దూరం కావడంతో జట్టు కష్టాలు మరింత పెరిగాయి. గైక్వాడ్ గాయం కారణంగా దూరం కావడంతో మరోసారి మహేంద్ర సింగ్ ధోనిని యాజమాన్యం కెప్టెన్ గా చేసింది. ధోని కెప్టెన్సీలో జట్టు ఐదు ట్రోఫీలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సీఎస్కే ముందున్న అతి పెద్ద టెన్షన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో మరో ఆటగాడిని తీసుకురావడం. గైక్వాడ్‌లా ఆడే ఆటగాడిని జట్టులోకి తీసుకురావాలి.

### పృథ్వీ షా జట్టుకు కొత్త లైఫ్ లైన్?

ఈ సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ జట్టు తరపున మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ పరిస్థితిలో సీఎస్కే జట్టుకు గైక్వాడ్ స్థానంలో టాప్ ఆర్డర్ లో ఆడగల బ్యాటర్ అవసరం. గత సంవత్సరం మెగా వేలంలో అమ్ముడుపోకుండా నిలిచిన యువ ఆటగాడు పృథ్వీ షా జట్టులో ఈ లోటును భర్తీ చేయగలడు. పృథ్వీషా సీఎస్కే జట్టుకు బలమైన ఆరంభాన్ని ఇవ్వడమే కాకుండా.. తన బ్యాటింగ్‌తో జట్టులోని ఇతర ఆటగాళ్లపై ఒత్తిడిని కూడా తగ్గించగలడు. ఇది జరిగితే పృథ్వీ షా సీఎస్కే జట్టుకు కొత్త లైఫ్ లైన్ కాగలడు.

### ఢిల్లీ తరపున ఆడిన పృథ్వీషా

25 ఏళ్ల ముంబై ఓపెనర్ 2018 నుంచి 2024 వరకు ఐపీఎల్?లో ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగంగా ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడిన పృథ్వీ షా.. 79 మ్యాచ్‌ల్లో 23.95 సగటుతో, 147.47 స్ట్రైక్ రేట్‌తో 1892 పరుగులు చేశాడు. ఈ కాలంలో పృథ్వీ షా బ్యాట్ నుంచి 14 అర్ధ సెంచరీలు వచ్చాయి. అయితే భారత మాజీ అండర్-19 కెప్టెన్ కూడా తన ఫిట్‌నెస్‌పై విమర్శలు ఎదుర్కొంటున్నాడు. కానీ ధోని మార్గదర్శకత్వంలో పృథ్వీ షా బాగా రాణించగలడు. ఇదే జరిగితే పృథ్వీ షా పాడైపోయిన కెరీర్ మళ్లీ గాడిన పడే అవకాశం ఉంది.

# 100 రూపాయిల టీషర్టుతో ఎంత పని చేశావ్ తల్లి..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రీతి జింటా గురించి కొత్తగా పరిచయం చేయాల్సిన పనిలేదు. ఈ తరం ప్రేక్షకులకు ప్రీతి జింటా క్రేజ్ తెలియక పోవచ్చు , కానీ 1990ల్లో ప్రీతి జింటా అంటే తెలియని అభిమాని ఉండేవారు కాదు. ప్రీతి జింటా బాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా నటించింది. ప్రీతి జింటా 1998లో మణిరత్నం దర్శకత్వం వహించిన “దిల్ సే..” చిత్రంతో తన సినీ రంగ ప్రవేశం చేశారు. అదే సంవత్సరం ఆమె “సోల్జర్” చిత్రంలో కూడా నటించారు. ఈ రెండు చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. “క్యా కెహనా” (2000), “దిల్ చాహ్తా హై” (2001), “కల్ హెూ నా హెూ” (2003) (ఈ చిత్రానికి ఆమె ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును గెలుచుకున్నారు), “వీర్-జారా” (2004), “సలామ్ నమస్తే” (2005) వంటి సూపర్ హిట్ సినిమాలు ప్రీతి జింటా ఖాతాలో ఉన్నాయి.తెలుగులో మహేష్ బాబు, వెంకటేష్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తన అందం, ముఖ్యంగా ఆమె చిరునవ్వుతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ప్రీతి జింటా వ్యక్తిగత విషయానికి వస్తే.. ఆమె 2016లో అమెరికన్ వ్యాపారవేత్త జీన్ గుడ్‌ఎనఫ్‌ను వివాహం చేసుకున్నారు. దంపతులకు 2021లో సరోగసీ ద్వారా కవల పిల్లలు జన్మించారు. వీరికి ఒక బాబు (జై) , ఒక పాప (జియా) ఉన్నారు.ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో లాస్ ఏంజెలెస్‌లో నివసిస్తున్నారు. అయినప్పటికీ ఆమె బాలీవుడ్‌లో కూడా అప్పుడప్పుడు కనిపిస్తూ ఉంటారు.ప్రీతి జింటా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖ్రూా%) క్రికెట్ జట్టు పంజాబ్ కింగ్స్‌కు సహ-యజమానిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.ఈక్రమంలోనే హీరోయిన్ ప్రీతి జింటా పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ల్లో సందడి చేస్తుంటారు. ప్రీతి జింటా తన జట్టు మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలో ఆటగాళ్లకు మద్దతుగా నిలుస్తూ, జట్టును ఉత్సాహపరుస్తూ ఉంటారు.ఈ ఏడాది జరుగుతున్న ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అదరగొడుతుంది.వరుస మ్యాచ్‌లో విజయం సాధిస్తుంది. దీనిలో భాగంగానే పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ప్రీతి జింటా గ్రౌండ్‌లో సందడి చేశారు.ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు ఘన విజయం సాధించింది. దీంతో మ్యాచ్ అనంతరం ప్రీతి జింటా గ్రౌండ్‌లో ఉన్న అభిమానులకు పంజాబ్ కింగ్స్ జెర్సీని విసిరేశారు.అయితే, వాటిని అందుకోవడానికి అభిమానులు ఒకరితో ఒకరు పోటీ పడటంతో కొంచెం గందరగోళం నెలకొంది.టీషర్టు కోసం అభిమానులు మైదానంలోనే గొడవకు దిగారు.ఒకరిపైకి ఒకరు పిడిగుద్దులు కూడా కురిపించుకున్నారు.ఈ గొడవను సద్దుమణిగేలా చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది. ప్రీతి జింటా ఇచ్చే టీషర్టు కోసం అభిమానులు ఇలా ఫైటింగ్‌కు దిగడం హాట్ టాపిక్ అయింది. రూ.100 విలువ చేసే టీషర్టులు కోసం అభిమానులు ఇలా తన్నుకోవడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మూవీ రివ్యూ : అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి



**నటీనటులు: ప్రదీప్ మాచిరాజు-దీపిక పిల్లి-సత్య-గెటప్ శీను-మురళీధర్ గౌడ్-వెన్నెల కిషోర్- బ్రహ్మానందం- బ్రహ్మాజీ- జాన్ విజయ్ తదితరులు**
**సంగీతం: రథన్**
**ఛాయాగ్రహణం: బాల్ రెడ్డి**
**కథ-మాటలు: సందీప్ బొల్ల**
**నిర్మాణం: మాంక్స్ అండ్ మంకీస్**
**స్క్రీన్ ప్లే-దర్శకత్వం: నితిన్-భరత్**

**యాంకర్ గా మంచి పేరు సంపాదించిన ప్రదీప్ మాచిరాజు.. ఇప్పటికే ‘30 రోజుల్లో ప్రేమించడం ఎలా’ అనే సినిమాలో హీరోగా నటించాడు. అది ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. తర్వాత చాలా గ్యాప్ తీసుకుని మళ్లీ ఇప్పుడు ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు ప్రదీప్. కొత్త దర్శకులు నితిన్-భరత్ రూపొందించిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** ఓ పల్లెటూరిలో ఎన్నో ఏళ్ల తర్వాత పుట్టిన ఓ అమ్మాయి పుడుతుంది. తనే రాజకుమారి (దీపిక పిల్లి). తన రాకతో ఊరికి అదృష్టం పట్టిందని ఆమెను చాలా ప్రత్యేకంగా చూస్తారందరూ. ఆ అదృష్టం ఊరు దాటి పోకూడదని.. తన కంటే ముందు పుట్టిన 60 మంది అబ్బాయిల్లో ఎవరో ఒకరిని పెళ్లి చేసుకోవాలని ఊరి పెద్దలు నిర్ణయిస్తారు. ఇందుకు రాజకుమారి తండ్రి అంగీకరిస్తాడు. దీంతో అపట్నుంచి ఆ 60 మంది అబ్బాయిలు.. చిన్నతనం నుంచే రాజకుమారి మనసు గెలవాలని గట్టిగా ప్రయత్నిస్తుంటారు. ఊరిలోకి బయటి అబ్బాయిలెవరినీ రానివ్వరు. అలాంటి పరిస్థితుల్లో ఆ ఊరికి ఒక ప్రాజెక్ట్ పని మీద వస్తాడు ఇంజినీర్ కృష్ణ (ప్రదీప్ మాచిరాజు). కొన్ని రోజులకు కృష్ణ-రాజకుమారి ప్రేమలో పడతారు. ఊర్లో వాళ్లకు విషయం తెలియకుండా దాచిపెట్టిన ఈ జంట.. తర్వాత అందరికీ దొరికిపోతుంది. మరి ఊరి కట్టుబాటును దాటి ఈ జంట ఎలా ఒక్కటైంది? ఈ క్రమంలో ఎదురైన అడ్డంకులేంటి? వాటిని ఎలా పరిష్కరించుకున్నారు? అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:** అన్ని రసాల్లోకి కామెడీని పండించడమే అత్యంత కష్టమైన విషయం అంటారు ఫిలిం మేకర్స్. మిగతా రసాలు పండించడానికి కొన్ని టెంప్లేట్స్ ఉంటాయి.. వాటిని రిపీట్ చేసినా ఇబ్బంది ఉండదు. కానీ.. కామెడీ మాత్రం ఎప్పటికప్పుడు కొత్తగానే ఉండాలి. ఒకసారి నవ్వించే జోక్ రెండోసారి వేస్తే అది నవ్వుల పాలు అయిపోతుంది. అందులోనూ జబర్దస్త్ లాంటి షోలు కామెడీ స్వరూపాన్నే మార్చేసి బుల్లితెర మీదే ప్రేక్షకులకు బోలెడంత వినోదాన్ని అందిచేస్తుండడంతో.. సినిమా ద్వారా నవ్వించడం పెద్ద సవాలుగా మారిపోయింది. దీంతో కామెడీ రాసే.. తీసే సినీ రచయితలు-దర్శకులు అంతకంతకూ తగ్గిపోతున్నారు. ఇలాంటి సమయంలోనూ అప్పుడప్పుడూ కొన్ని చిత్రాలు ప్రేక్షకులను నవ్వించగలుగుతున్నాయి. ఛలో.. సామజవరగమన.. మ్యాడ్.. లాంటి చిత్రాలు ప్రేక్షకులకు కావాల్సినంత వినోదాన్నందించి బాక్సాఫీస్ దగ్గర జయకేతనం ఎగురవేశాయి. కథలో చమత్కారంగా అనిపించే ఒక పాయింట్ తీసుకుని.. దాని చుట్టూ ట్రెండీగా అనిపించే కామెడీ సీన్లు రాసుకుని ప్రేక్షకులను మెప్పించడం వీటిలో కామన్ గా కనిపించే పాయింట్. ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ అనే పవన్ కళ్యాణ్ సినిమా టైటిల్ పెట్టుకున్న ప్రదీప్ మాచిరాజు చిత్రంలోనూ దర్శక రచయితలు అదే బాటను అనుసరించారు. బోర్ కొట్టకుండా ఓ రెండు గంటలు ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెట్టగలిగారు. కొన్ని బలహీనతలున్నప్పటికీ టైంపాస్ వినోదానికి ఢోకా లేని సినిమా ఇది.

కామెడీ ప్రధానంగా సాగే చిన్న సినిమాల్లో ఏదైనా టిపికల్ గా అనిపించే ఓ పాయింట్ ఉంటేనే ప్రేక్షకులను ఎంగేజ్ చేయడానికి వీలుంటుంది. ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ టీం అలాంటి పాయింటే ఎంచుకుంది. అనగనగా ఓ పల్లెటూరు. ఆ ఊరిలో వరుసగా 60 మంది అబ్బాయిలు పుడితే.. లేక లేక పుట్టిన ఓ కుటుంబంలో పుట్టిన అమ్మాయిని అదృష్ట దేవతగా భావించి ఆమెను ఆ ఊరిలోని అబ్బాయినే తను పెళ్లి చేసుకోవాలని కట్టుబాటు పెడితే.. సిటీ నుంచి వచ్చిన అబ్బాయితో ఆమె ప్రేమలో పడడం.. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యల నేపథ్యంలో నడిచే కథ ఇది. ‘ఛలో’ సినిమాను గుర్తు చేసేలా ఉన్న ఈ కాన్ఫ్లిక్ట్ పాయింట్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కామెడీ స్టైల్ చూసినా కూడా ‘ఛలో’ సినిమానే చాలా చోట్ల గుర్తుకు తెస్తుంది సినిమా. కానీ కామెడీ సీన్లన్నీ ఆర్గానిగ్గా అనిపిస్తూ ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందిస్తాయి. ఆ ఒక్క అమ్మాయిని ఇంప్రెస్ చేయడానికి 60 మంది అబ్బాయిలు పడే పాట్లు.. బయటి అబ్బాయిల కళ్లు తన మీద పడకుండా వీళ్లు పెట్టే కండిషన్లు ఫన్నీగా అనిపిస్తాయి. హీరో పరిచయం తర్వాత త్వరగా ఈ కథ పల్లెటూరి బాట పడుతుంది. అక్కడ్నుంచే కథనం కూడా ఊపందుకుంటుంది. ఇటు కామెడీ సీన్లు.. అటు లవ్ ట్రాక్ రెండూ హుషారుగా సాగడంతో ప్రథమార్ధం వేగంగా సాగిపోతుంది. సత్య-గెటప్ శీను జోడీ నాన్ స్టాప్ కామెడీతో ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంది. కామెడీలో వీరి బలం తెలిసిన వీరి కాంబినేషన్లో మంచి సీన్లు రాసుకున్నారు. అవే సినిమాకు హైలైట్. ఒక సీన్లో ఇద్దరూ భయంతో పాస్ పోసుకుంటే.. సత్య-శీను “పాణీ అదిగో పానీ”.. “బిలాల్.. అదిగో జలాల్” అని చెప్పే డైలాగ్స్ కడుపు చెక్కలు చేస్తాయి. ఇలాంటి పంచ్ డైలాగ్స్ సినిమాలో చాలానే ఉన్నాయి.

ఊరి కట్టుబాటుకు విరుద్ధంగా హీరోయిన్-హీరో ప్రేమలో పడి అందరికీ దొరికిపోయే సన్నివేశంతో విరామ సమయానికి కథ రసకందాయంలో పడుతుంది. హీరోకు ఎదురయ్యే రివర్స్ కండిషన్ తో ద్వితీయార్ధంలో ఈ కథను ఎలా ముందుకు తీసుకెళ్తారనే ఆసక్తి పుడుతుంది. కానీ అక్కడ్నుంచి మాత్రం అనుకున్నంత హుషారు కనిపించదు. రైటింగ్ పరంగా ప్రథమార్ధంలో కనిపించిన బలం ద్వితీయార్ధంలో మిస్ అయింది. కథ పల్లెటూరి నుంచి సిటీకి మారాక సినిమా గాడి తప్పుతుంది. మరీ తేలిగ్గా అనిపించే సీన్లతో ద్వితీయార్ధాన్ని ఏదో అలా లాగించేయాలని చూశారు. బ్రహ్మాజీ కాసేపు నవ్వించినా.. ప్రథమార్ధంలో మాదిరి కామెడీ డోస్ లేకపోయింది. వెన్నెల కిషోర్.. బ్రహ్మానందం లాంటి స్టార్ కమెడియన్లు వచ్చినా.. నవ్వులు అంతగా పండలేదు. హీరో తన టాస్క్ ను ఎలా పూర్తి చేస్తాడా అని చూస్తే.. ఆ విషయాన్ని చాలా సింపుల్ గా తేల్చేశారు. ముగింపు సన్నివేశాలను చాలా కన్వీనియెంట్ గా రాసుకున్నారు. కాకపోతే ద్వితీయార్ధంలో కామెడీ డోస్ తగ్గినా.. సన్నివేశాలు మరీ విసిగించేలా అయితే లేవు. ప్రథమార్ధంలో ఉన్న కామెడీ టికెట్ డబ్బులకు గిట్టుబాటు చేస్తుంది. ఒక చిన్న సినిమా బృందం చేసిన ఈ ప్రయత్నం నాట్ బ్యాడ్ అని చెప్పొచ్చు.

**నటీనటులు:** ప్రదీప్ మాచిరాజు యాంకరింగ్ లో చూపించే హుషారునే హీరోగా కూడా చూపించాడు. కామెడీ సినిమా కదా అని ఎక్కువ హడావుడి చేయకుండా.. కృష్ణ పాత్రలో సటిల్ గా నటించాడు. కామెడీ సీన్లలో ప్రదీప్ టైమింగ్ ఆకట్టుకుంది. హీరో కదా అని ఎక్కువ బిల్డప్పులివ్వకుండా.. ఒక పాత్రధారిలానే కనిపించాడు. తన సింప్లిసిటీనే కృష్ణ పాత్రకు ఆకర్షణగా నిలిచింది. దీపిక పిల్లికి ఇది తొలి చిత్రమే అయినా ఈజ్ చూపించింది. కొత్తమ్మాయిలా అనిపించలేదు. పాటల్లో మంచి హుషారుగా డ్యాన్స్ చేసిన దీపిక.. నటన పరంగా కూడా మెప్పించింది. ప్రదీప్-దీపిక జోడీ సినిమాకు పెద్ద ప్లస్. సత్య ‘మత్తు వదలరా-2’ తర్వాత బాగా నవ్వించిన చిత్రమిది. ప్రథమార్ధంలో అతడి కామెడీ మేజర్ హైలైట్. గెటప్ శీను కామెడీ కూడా బాగుంది. వెన్నెల కిషోర్.. బ్రహ్మాజీ ద్వితీయార్ధంలో కొంత సేపు నవ్వించారు. హీరో తల్లి పాత్రలో రోహిణి తనకు అలవాటైన రీతిలో నటించి మెప్పించింది. మురళీధర్ గౌడ్.. మిగతా ఆర్టిస్టులు కూడా బాగా చేశారు.

**సాంకేతిక వర్గం:** రథన్ సంగీతం సినిమాకు ప్లస్సే. చార్ట్ బస్టర్ సాంగ్స్ ఇవ్వలేదు కానీ.. సినిమాలో పాటలు బాగానే కుదిరాయి. నేపథ్య సంగీతం కూడా ఓకే. బాల్ రెడ్డి ఛాయాగ్రహణం సినిమాకు పెద్ద అసెట్. ప్రథమార్ధంలో పల్లెటూరి నేపథ్యంలో సన్నివేశాలను చాలా అందంగా చిత్రీకరించారు. ఆర్ట్ వర్క్ కూడా సింపుల్ గా ఆకట్టుకుంది. ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు అవసరమైన స్థాయిలో ఉన్నాయి. సందీప్ బొల్ల కథ సింపుల్. కానీ దాన్ని తెరపై ప్రెజెంట్ చేసిన తీరు బాగుంది. తన డైలాగులు ట్రెండీగా.. ఫన్నీగా అనిపిస్తాయి. కామెడీ సీన్లలో పంచులు బాగున్నాయి. నితిన్-భరత్ కథనం సినిమాకు ప్లస్. కొత్త వాళ్లే అయినా కన్ఫ్యూజన్ లేకుండా నీట్ గా సినిమా తీశారు. ప్రథమార్ధంలో ఉన్న జోరు.. ఫన్.. ద్వితీయార్ధంలో కూడా కొనసాగించి ఉంటే ‘అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి’ స్పెషల్ ఫిలిం అయ్యేది.



# అక్కడా నేషనల్ క్రష్ మార్క్ పడుతుందా!

నేషనల్ క్రష్ రష్మికా మందన్నా %-%ఛావా వరకూ వరుస విజయాలతో ఎదురు లేకుండా దూసుకుపోయింది. పాన్ ఇండియానే షేక్ చేసే సక్సెస్ లు బ్యాక్ టూ బ్యాక్ అందుకుంది. ఇదే ఊపులో మరిన్ని సక్సెస్ లు అందుకుంటుందని అభిమానులు భావించారు. కానీ సికిందర్ రూపంలో ఒక్క సారిగా రష్మిక స్పీడ్ కి బ్రేకులు పడ్డాయి. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సికిందర్ డిజాస్టర్ గా మిగిలిపోయింది. అయినా ఒక్క వైఫల్యం రష్మికని డిసైడ్ చేసేది కాదు.ఆ ప్రభావం పెద్దగా రష్మిక కెరీర్ పై పడేది కాదు. కానీ డబుల్ హ్యాట్రిక్ లైనప్ ని మిస్ అవ్వాల్సి వచ్చింది. ఆ సంగతి పక్కనబెడితే? ప్రస్తుతం అమ్మడి చేతిలో చాలా సినిమాలున్నాయి. తెలుగు, హిందీలో చాలా సినిమాలు చేస్తోంది. అందులో తొలిసారి హారర్ జోనర్ చిత్రం కూడా ఒకటి ఉంది. ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కిస్తోన్న థామాలో రష్మిక నటిస్తోంది. హారర్ కామెడీ నేపథ్యంగల చిత్రమిది. దినేష్ విజన్ హారర్ ప్రాంచైజీ నుంచి రిలీజ్ అవుతున్న చిత్రమిది.సినిమాపై అంచనాలు భారీగా ఉన్నా యి. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. నైట్ షూట్ సన్నివేశాలు జరుగుతున్నాయి. ఇందులో రష్మిక కూడా పాల్గొంటుంది. ఇప్పటి వరకూ రష్మిక హారర్ సినిమాలు చేయ లేదు. తెలుగులో చాలా సినిమాలు చేసింది. కానీ హారర్ లో నటించే ఛాన్స్ మాత్రం తొలిసారి హిందీలోనే వచ్చింది. దీంతో రష్మిక పాత్ర ఎలా ఉంటుంది? పాత్రలో ఆమె ఆహార్యం ఎలా ఉంటుంది? అన్న దానిపై ఆసక్తి నెలకొంది.ఈ నేపథ్యంలో రష్మిక రిస్క్ తీసుకుంటుందా? అన్న సందేహం కూడా వ్యక్తమవుతోంది. హారర్ జానర్ సినిమాలకు సక్సస్ రేట్ చాలా తక్కువ. హిట్ అయితే తిరుగుండదు. వసూళ్లతో బాక్సాఫీస్ షేక్ అవుతుంది. ప్లాప్ అయితే విమర్శలు కూడా అదే స్థాయిలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరి రష్మిక ఎంట్రీ ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి. దీపావళికి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM